# మార్క్ ఫెడ్ గానుగనూనె అధికారికంగా విడుదల

-విడుదల చేసిన రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, విద్యుత్ శాఖ మంత్రి



2లో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 02, మార్చి 2023 16 పేజీలు



2 లో..

# చివరి భూములకందని.. నీరు

రైతులకు గుదిబండగా మారిన వారబంధి

ఎండుతున్న వరి పైర్లు

ఆందోళనలో రైతన్న

రోజు రోజుకూ రైతుల పరిస్థితి అధ్వాన్నంగా తయారవుతుంది. ఆరుగాలం కష్టించి పంటలు సాగు చేస్తుండగా ఏదో ఒక ప్రతిబంధకం వారిని వెంటాడుతోంది. దీంతో రైతులకు కోలుకోలేని పరిస్థితి ఏర్పడింది. మొదటి నుండి వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న రైతులు వ్యవసాయమంటేనే ఆమడ దూరం వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రతికూల, అను కూల పరిస్థితుల్లో సైతం ఏదో ఒక సమస్య ఉత్పన్నం అవుతుండడంతో రైతులకు పాలుపోవడం లేదు.

నడిగూడెం, ప్రభాతవార్త

వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఈ యాసంగిలో వరి సాగు చేశారు. మేలు రకం విత్తనాలు కొనుగోలు చేసుకుని అదునులో వరి నాట్లు వేశారు. ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తివేసినప్పటికీ తమకున్న జీవనాధారాన్ని వదులుకోవద్దనే ఉద్దేశ్యంతో బయటి మార్కెట్‌లో అధిక ధరలు చెల్లించి వరి విత్తనాలను కొనగోలు చేసుకుని సాగు చేశారు. ఈ యాసంగిలో నాట్లు వేసినప్పటి నుండి ఒక్కొక్కటిగా సమస్యలను అధిగమిస్తున్న తరుణంలో కొత్త సమస్యలు వచ్చి మీద పడుతుండడంతో రైతులు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. ప్రస్తుతం వరి పైర్లు ఈనే దశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో వరి పైర్లకు నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. వారబంధి విధిస్తుండడంతో వరి పైర్లు ఎండిపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. సాగర్ ఎడమ కాలువ, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు(ఎస్ఆర్ఎస్‌పి)



# కార్పోరేట్ల చేతిల్లో.. దేశ సంపద



2లో...

మోడీ గిరిజన ద్రోహి..

గిరిజనుల రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కేంద్ర కుట్ర

ప్రజలకు ఇచ్చిన హామీలను కెసిఆర్ అమలు చేయాలి

: ఎంపి బృందాకరత్

మండుటెండలో సైతం కదం తొక్కిన గిరిజనులు

భారీ ర్యాలీ

ప్రత్యేక అకర్షణగా గిరిజనుల సంప్రదాయ నృత్యాలు

ఘనంగా ప్రారంభమైన తెలంగాణ గిరిజన సంఘం మహాసభలు

మిర్యాలగూడ క్రైం, మార్చి 1 ప్రభాతవార్త

కార్మికులు, కర్షకులు శ్రమించిన వచ్చిన అదాయంతో అదాని, మోడీ ధ్వయం దేశ సంపదను కొల్లగొట్టి కార్పోరేట్లకు దారాదత్తం చేస్తుందని, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంక్షేమరంగానికి గాలికి వదిలేసిందని మాజీ ఎంపి, అదివాసి అధికార్ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో నిర్వహిస్తున్న గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభ సందర్భంగా

# దళిత కౌన్సిలర్‌పై.. ఎస్ఐ దాడి

-అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించిన కౌన్సిలర్ చక్రపాణి

-ఎస్ఐని సస్పెండ్ చేయాలని ఏసీపీ ఉదయరెడ్డికి కౌన్సిలర్ ఫిర్యాదు

-ఏసీపీ ఉదయరెడ్డికి వినతిపత్రం అందించిన దళిత సంఘ నాయకులు





2లో...

## సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట

ఎస్పీ కె. అపూర్వరావు





16లో...



16లో...

## మరిగ్రూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మోక్షమెప్పుడో?

# చివరి భూములకందని నీరు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎడమ కాలువ కింద సాగు చేసిన రైతులు మాత్రం వారబంధితో నష్టపోతున్నారు. ఏదో ఒక సమస్య తమను వెంటాతుండడంతో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి రైతుల్లో నెలకొంది. మేజర్ కాలువల పరిస్థితి కూడా అధ్వాన్నంగా తయారైంది. ఏళ్ల తరబడి మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో చివరి భూములకు నీరందడం లేదు. సాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో సుమారు 4 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఎక్కువ శాతం మంది రైతులు ఎడమ కాలువ నీటిపై ఆధారపడి ఏటా రెండు పంటలు సాగు చేస్తారు. సాగర్ ప్రాజెక్టులో నీరు లేనప్పుడు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం నీరు ఉండి కూడా వారబంధి విధిస్తుండడంతో రైతులకు పాలుపోవడం లేదు. నీటిని పొదుపు చేయాలనే ఉద్దేశ్యంతో వారబంధిని విధిస్తూ ప్రభుత్వం దేశానికి వెన్నుముక అయిన రైతుల గోడు పట్టించుకోవడం లేదని పలువురు రైతు సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం అవకాశం ఉన్నందున నీరు ఇవ్వాలే కానీ వారబంధి విధించి వరి పైర్లు ఎండిపోయేలా చేయడం ఎంత మేరకు సమంజసమంటున్నారు. ఒక వారం ఒక ప్రాంతానికి మరొక వారం ఇంకొక ప్రాంతానికి నీరు ఇస్తుండడంతో సమస్య జఠిలమవుతుందని రైతు సంఘం నాయకులు అంటున్నారు. వ్యవసాయ బోర్లు, బావుల కింద సాగు చేసిన ఎకరాలు తక్కువ. సాగర్ ఎడమ కాలువ పరిధిలో ఎక్కువగా ఆయకట్టు గ్రామాలు ఉన్నాయి. ఎడమ కాలువకు అనుబంధంగా ఉన్న మేజర్ కాలువల పరిధిలో కూడా ఆయకట్టు గ్రామాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో చివరి భూములకు నీరందడం లేదు. ప్రభుత్వం, అధికారులు స్పందించి ఈనే దశలో ఉన్న వరి పైర్లు పూర్తి స్థాయిలో ఎండిపోకుండా ఉండేందుకు వారబంధిని ఎత్తివేసి పంట చేతికొచ్చే వరకు సాగర్ ఎడమ కాలువ, ఎస్సారెస్పీ కాలువల నీరు రెగ్యులర్‌గా విడుదల చేయాలని రైతులు కోరు తున్నారు. ప్రస్తుతం ఎండలు కూడా పెరిగిన నేపథ్యంలో వరి పైర్లకు నీరు ఎంతో అవసరం. వారబంధిని ఎత్తివేసి నీటిని సక్రమంగా సరఫరా చేయక పోతే ఆందోళనలు చేపడతామని రైతులు, రైతు సంఘం నాయకులు అంటున్నారు.



# కార్పోరేట్ల చేతిల్లోనే దేశ సంపద

**(మొదటి పేజీ తరువాయి..)**

ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ మోడి బుల్డోజర్ రాజకీయాన్ని అడ్డుకుంటామని, మోడి పతనం మిర్యాలగూడ సభ నుండి ప్రారంభమైందన్నారు. గిరిజన సంక్షేమంలో కోత విధించి గిరిజనుల సంక్షేమం కొరకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తుందన్నారు. దేశ జనాభాలో 8.6 శాతం ఉన్న గిరిజనులకు కేవలం 2.7శాతం నిధులు మాత్రమే బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం, గిరిజన ఉపప్రణాళికను తొలగించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. పేదలకు పనులు కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్ర కుట్ర చేస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందని, అందులో భాగంగానే ఇన్సూరెన్స్ కంపెనీల్లో అదాని కంపెనీల షేర్లతో అర్థిక వ్యవస్థ నీరుగారిపోయిందన్నారు. దేశంలో ధరలు అకాశాన్నంటాయని, వాటిని తగ్గించకపోవడంతో కనీసం నిత్యావసర సరుకులు, గ్యాస్‌ను కూడా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. మహాసభల అహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పేదలకు రాయితీపై అహార పదార్థాలు అందించే రేషన్‌షాపులను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. రాష్టంలోని ముఖ్యమంత్రి కెసిఅర్ గిరిజనులకు ఇచ్చిన హామీల అమలులో విఫలయ్యారని, అటవీ హక్కుల్లో భాగంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూమిని అర్హులైన రైతులకు అందిస్తామన్న ప్రకటన వాస్తవవిరుద్ధంగా ఉందని, అందుకు అసెంబ్లీ సాక్షిగా 11.5లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇస్తామనడం శోచనీయమన్నారు. గిరిజన యూనివర్సిటీని సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, గిరిజనుల రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలోనిది కానప్పటికీ వారిని మభ్యపెట్టేందుకు జిఓల నాటకం అడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులు పార్టీకి అండగా ఉండాలని, ప్రజా సమస్యలపై పార్టీ చేపడుతున్న సమరశీల ఉద్యమాలకు బాటసగా నిలువాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ గిరిజనులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటుబ్యాంక్‌కుగా చూస్తున్నాయని, గిరిజనుల అభ్యున్నతికి అయా ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్ మాట్లాడుతూ మోడి, కెసిఅర్ నాయకత్వంలోని ప్రభుత్వాలు గిరిజనులు విద్య,ఉద్యోగరంగాల్లో సరైన అవకాశం కల్పించడం లేదన్నారు. అయా ప్రభుత్వాల విధానాల వల్ల దేశంలో దనికులు, పేదల మధ్య అంతరం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి , గిరిజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీరాంనాయక్, ఉపాధ్యక్షులు దీరావత్ రవినాయక్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



ఎం.రవినాయక్, కొర్ర శంకర్‌నాయక్, సిఐటియు రాష్ట్ర నాయకులు డబీర్‌కార్ మల్లేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, వివిధ సంఘాల నాయకులు బండా శ్రీశైలం, పాలగుడు ప్రభావతి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, పాలడుగు నాగార్జున, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మినారాయణ, సయ్యద్ హాసం, వీరేపల్లి వెంకటేశ్వర్లు , వరలక్ష్మి, మల్లు గౌతమ్‌రెడ్డి, మంగారెడ్డి , అంజద్, వినోద్‌నాయక్, రెమడాల పరుశురాములు, శ్రీను, సైదులు, అయూబ్‌ఖాన్, తిరుపతి రాంమూర్తి, చౌగాని సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## మండుటెండలో కదం తొక్కిన గిరిజనులు

అత్యధిక గిరిజన జనాభా గల మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రం వేదికగా సిపిఎం పార్టీ అనుబంధ సంఘమైన గిరిజన సంఘం మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు గ్రౌండ్ మైదానంలో ఈనెల 1 నుండి 3 వరకు నిర్వహించే గిరిజన సంఘం మహాసభల్లో భాగంగా బుధవారం నిర్వహించే మహాసభలకు వివిధ నియోజకవర్గాల నుండి గిరిజనులు భారీగా తరలివచ్చారు. ఫ్లైఓవర్ నుండి రాజీవ్‌చౌక్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో గిరిజనులు తమ సంప్రదాయ దుస్తులతో నృత్యాలు చేయడంతో పాటు కోలాటం, అటపాటలతో పలువురిని అకట్టుకున్నారు. ర్యాలీలో ప్రత్యేక అకర్షణగా మహాసభల అహ్వానకమిటి సంఘం అధ్యక్షులు, సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో కలిసి మాజీ ఎంపి అదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అర్.శ్రీరామ్‌నాయక్‌లు పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు. మిర్యాలగూడ పట్టణం నలుమూల నుండి ఎటు వైపు చూసినా గిరిజన మహాసభలు జరిగే క్యాంపు వైపు జనాలు తండోపతండాలుగా కదిలివచ్చారు. దీర్ఘకాలం తర్వాత పార్టీ నిర్వహించిన మహాసభలు రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాకంగా జరుగుతున్నట్లుగా పార్టీ శ్రేణులు ఉత్సవంతో పాల్గొనడం నిదర్శనం. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మునిసిపల్ మాజీ వైస్‌చైర్మన్ డబీర్‌కార్ మల్లేష్, సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మానాయక్, ఉపాధ్యక్షులు ధీరావత్ రవినాయక్, జిల్లా అధ్యక్షులు ఎం.రవినాయక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, కొర్ర శంకర్, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లులక్ష్మి, పరుశురాములు, నాగునాయక్, అయూబ్, మాధవరెడ్డి , వాడపల్లి రమేష్, ఖమ్మంపాటి శంకర్, జగన్, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మార్క్ ఫెడ్ గానుగనూనె అధికారికంగా విడుదల

**మోత్కూరు ప్రభాతవార్త:**

హైదరాబాద్‌లోని మంత్రుల నివాస ప్రాంగణంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం మార్క్ ఫెడ్ గానుగనూనె అధికారంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణరెడ్డి కూడా పాల్గొని గానుగనూనేను విడుదల చేశారు.

ఈ సందర్భంగా గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఆయిల్ ఫెడ్ నుండి వంటకు సంబంధించిన స్వచ్ఛమైన గానుగనూనెను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఎటువంటి కల్తీకి ఆస్కారం లేకుండా తయారు చెయ్యడమే కాకుండా కెమికల్స్ కలుపకుండా ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఈ గానుగనూనె తయారు అవుతుందని తెలిపారు.

# దళిత కౌన్సిలర్‌పై ఎస్ఐ దాడి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

దళిత కౌన్సిలర్‌ని దాడి చేసి అవమానపరిచారని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనతో ఉద్రిక్తమారిన సంఘటన మంగళవారం రాత్రి భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో చోటుచేసుకుంది. కౌన్సిలర్ 4 వార్డ్ పెద్దల చక్రపాణి తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి దళిత శక్తి ప్రోగ్రాంలో భాగంగా విశారదన్ పాదయాత్ర రానున్న క్రమంలో దానికి సంబంధించిన కార్యకర్తలు కౌన్సిలర్ పెద్దల చక్రపాణిని సంప్రదించి పట్టణ కేంద్రంలో దిమ్మె నిర్మాణం చేసుకుంటామని అడిగారని, దానికి సంబంధించి స్థానిక మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డిని అడిగి ఎవరికీ ఇబ్బంది లేకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ వద్ద ఏర్పాటు చేసుకోమని వారికి కౌన్సిలర్ చెప్పారని, దళిత శక్తి కార్యకర్తలు దిమ్మె నిర్మాణం చేసుకుంటున్న క్రమంలో మంగళవారం రాత్రి ఎస్సై సైదిరెడ్డి తన సిబ్బందితో అక్కడికి చేరుకుని దిమ్మ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని వెంటనే తొలగించాలని చెప్పి మున్సిపల్ సిబ్బందితో తొలగించారు. క్రమంలో కౌన్సిలర్ పెద్దల చక్రపాణి అక్కడికి చెరుకుని దిమ్మ నిర్మించుకోవడానికి స్థానిక కమిషనర్ అనుమతి తీసుకునే నిర్మిస్తున్నామని మీరు ఎలా దీన్ని నిర్మించకుండా అడ్డుకుంటారని ఎస్ఐతో మాట్లాడడంతో ఇరువురి మధ్య వాగ్దానం తీవ్రం కావడంతో ఎస్ఐ తన సిబ్బందిని పిలిపించి కౌన్సిలర్‌లు అని కూడా చూడకుండా తీవ్ర దుర్భాషలాడుతూ వెంటనే ఇతన్ని అరెస్ట్ చేయాలని గల్లా పట్టుకుని జిప్ ఎక్కించే క్రమంలో కౌన్సిలర్ చక్రపాణి చొక్కా పూర్తిగా చినిగిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న కౌన్సిలర్ కార్యకర్తలు అక్కడికి చేరుకుని దళిత కౌన్సిలరును ఇంత అవమానం పరిచిన ఎస్ఐ సైదిరెడ్డి అహంకారానికి నిదర్శనమని వెంటనే స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కూర్చొని నిరసన దీక్ష చేపట్టారు. దీంతో దళిత సంఘాల నాయకులు చేరుకుని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**-సంఘటన స్థలానికి చేరుకున్న ఏసీపీ ఉదయ రెడ్డి**

ఈ విషయం తెలుసుకున్న చౌటుప్పల్ ఏసీపీ ఉదయరెడ్డి రూరల్ సిఐ మహేష్ పోచంపల్లికి చేరుకుని పరిస్థితులపై ఆరా తీశారు. ఈ క్రమంలో స్థానిక దళిత సంఘాల నాయకులను పిలిచి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అవాంఛీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బందోబస్తు ఏర్పాట్లు చేశారు. క్రమంలో కౌన్సిలర్ చక్రపాణి, దళిత సంఘాల నాయకులు అంతా కలిసి పోలీస్ స్టేషన్ వద్ద చేరుకుని పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ఎసిపి ఉదయ రెడ్డి ముందు నిరసన తెలిపారు. ఈ క్రమంలో కౌన్సిలర్ పెద్దల చక్రపాణి దళిత కౌన్సిలర్లని చూడకుండా తనపై దాడి చేయడంతో పాటు తనను తీవ్రంగా అవమానపరిచారని వెంటనే తనను సస్పెండ్ చేయాలని ఏసీపీ ఉదయ రెడ్డికి రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

**-ఎలాంటి దిమ్మెలకు గాని విగ్రహాలకు ఏర్పాటు గాని అనుమతి లేదు - ఏసీపీ ఉదయ్‌రెడ్డి**

సంఘటన స్థలానికి చేరుకున్న ఎసీపీ ఉదయ రెడ్డి స్థానిక దళిత సంఘాల నాయకులతో మాట్లాడుతూ.. గత మూడు రోజుల క్రితమే సుమారు 5 విగ్రహాల కమిటీల నాయకులు పోలీస్ స్టేషన్‌లోకి పిలిపించి 60 మందిని బైండోవర్ చేస్తామని, వారికి తెలిపాం కాని పోచంపల్లిలో ఎలాంటి విగ్రహాలు కానీ దిమ్మలు కాని ఏర్పాటు చేయడానికి అనుమతులు లేవని ముందస్తుగానే తెలిపామని కావున ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న దిమ్మని మున్సిపల్ సిబ్బందితోనే తొలగించాలని వారు తెలిపారు. జరిగిన సంఘటనపై పూర్తి విచారణ విచారణ చేపడతామని దళిత సంఘాల నాయకులు హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

# సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట

**నల్లగొండ టౌన్, మార్చి 1 ప్రభాతవార్త**

పోలీస్ శాఖ నేర నియంత్రణ, మెరుగైన సమాజ నిర్మాణం కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సామాజిక భద్రతపై వివిధ కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పోలీస్ శాఖ తీసుకుంటున్న సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరిస్తూ ప్రతి గ్రామంలో, పట్టణాలో . వ్యాపార సముదాయాలు, రహదారి కూడలిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా వివిధ కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలన్నారు. మారుతున్న కాలానికనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని, పేర్కొన్నారు. అనేక కేసులను ఛేదించడంలో, దొంగతనాలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించామని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే గ్రామీణ ప్రాంతాల్లో నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పించేలా చేయడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్ యజమాని రాజేంద్రప్రసాద్ సీసీ కెమెరాల ఏర్పాటుకు లక్ష రూపాయల చెక్కును ఎస్పీకి అందజేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, సీఐ రాఘవేందర్, వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్ఐ సంతోష్, వివిధ పరిశ్రమలకు చెందిన నాట్కో రాజకుమార్, రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, వెంకట్‌రమణ, లక్ష్మయ్య, బిహెచ్ఈఎల్ ఏకెసింగ్, బాలరాజు, ఇండియన్ సిమెంట్ సుధీర్‌రెడ్డి, మెగా ఇంజనీరింగ్ నవీన్‌రెడ్డి, ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభించిన నకిరేకల్ జెడ్పిటిసి మాధ ధనలక్ష్మినగేష్ గౌడ్

*నకిరేకల్, మార్చి 1, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు నకిరేకల్ నియోజకవర్గంలోని వల్లబాపురం గ్రామంలో గ్రామపంచాయితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండవ విడతకంటి వెలుగు శిభిరమును ముఖ్య అతిధిగా హాజరై నకిరేకల్ జెడ్పిటిసి మాద ధనలక్ష్మినగేష్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశములో ఎవ్వరు చేయని పనిని మన ముఖ్యమంత్రి చేస్తున్నారు. ఈయొక్క శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జయమ్మ, గ్రామశాఖ అధ్యక్షుడు బీమనబోయిన ప్రసాద్, మాజీ సర్పంచ్ బీమనబోయిన వెంకటేశ్వర్లు, బత్తిని రామకృష్ణ మాద, వినోద్, తీరుపారి కృష్ణ, ఎల్లస్వామి, గణేష్, ఖాజా, లింగస్వామి, మాదార్, యాదయ్య, మహేష్,పంచాయితి కార్యదర్శి డాక్టర్ మరియు సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే దేశాభివృద్ధి

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, మార్చి 1, ప్రభాతవార్త:*



రాబోయే ఎన్నికల్లో సిఎం కేసిఆర్ సారథ్యంలో కేంద్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే దేశాభివృద్ధి జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలం మండలాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల 50 మంది యువకులు నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సంక్షమంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఉపసర్పంచ్ తీగల మహేష్, గ్రామ యువజన సంఘం అధ్యక్షులు తీగల నవీన్, వెంకటేష్, దిలీప్, కిషోర్, శోభన్, జనార్ధన్, జానయ్య, శివ, గోవర్ధన్, శంకర్, గణేష్, సందీప్, వేణు, నాగరాజు, చిరంజీవి, శ్రీకాంత్, వీరయ్య, భరత్, అంజయ్య, నితిన్, వరుణ్ తదితరులు ఉన్నారు.

## పట్టణంలో నూతనంగా జరుగుతున్న పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్

*నకిరేకల్, మార్చి 1, ప్రభాతవార్త:*




నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్‌పైన జరుగుతున్న పనులను,శివాజీ నగర్‌లో ఈసాయికుంటలో నూతనంగా నిర్మిస్తున్న వైకుంఠధామము పనులను, నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా సెంట్రల్ లైటింగ్ రోడ్డు డివైడర్ పనుల్లో భాగంగా కరెంట్ స్తంబాలను (పాత) తొలగించి కొత్త స్తంబాలను నిర్మించారు. అట్టి పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ మరయు వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణికృష్ణమూర్తి, జెడ్పిటిసి మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు పల్లె విజయ్, బానోతు వెంకన్న, మరియు దళిత బంధువు కోఆర్డినేటర్ దైద పరమేష్, నోముల కేశవరావు, తదితర పార్టీ శ్రేణులు పనులను పర్యవేక్షించారు.

## గ్రామ స్వచ్ఛత ప్రణాళిక స్వచ్ఛ భారత మిషన్ గ్రామీణ రెండో విడత శిక్షణ కార్యక్రమం

*కేతేపల్లి, మార్చి 1, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలంలో గ్రామ స్వచ్ఛత ప్రణాళిక స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ రెండో విడత శిక్షణ కార్యక్రమం మూడో రోజు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి సంబంధించి ప్రతి గ్రామపంచాయితీలో క్షేత్రస్థాయిలో సర్పంచ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయితి కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, స్వచ్ఛగ్రహి, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయితి సహాయకుడు పుర ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొని కమ్యూనిటి లీడ్ ప్లానింగ్ ప్రాసెస్ పై గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేసి ఘన ద్రవ వ్యర్థ పదార్థాల ప్రస్తుత స్థితి నిర్వహణ చెత్తను వేరు చేయడం తడిచెత్త, పొడిచెత్త రవాణా ప్రతి ఇంటో మ్యాజిక్ సోప్‌పిట్లు లేదా సోప్ పిట్టు కిచెణ్ గార్డెన్ కమ్యూనిటి ఇంకుడు గుంత కమ్యూనిటీ ప్లాంటేషన్ వ్యక్తిగత మరుగుదొడ్డి సామూహిక మరుగుదొడ్లు నిర్వహణ అవసరం ఉన్న ప్రణాళికలు చేసి ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు పాటించవలసిన నియమనిబంధనలు అందరికి తెలియజేసి ఇంటి ఇంటి సర్వే నిర్వహించి అవసరమయ్యే గుణ వ్యర్థాల వాడిన నీటి నిర్వహణ గ్రే వాటర్ మేనేజ్‌మెంట్ మల వ్యర్థాలు నిర్వహణ కార్యచరణ అవసరమైన తోపుడు బండ్లు ట్రై సైకిల్స్ ఆదాయ ఖర్చు 2023 నుండి 2024, 2024నుండి 2025, 2025 నుండి 2026 సంవత్సరాలకు గాను ప్రతి పాదనలు ప్రణాళికలను పది రోజులలో సిద్ధం చేసి ప్రభుత్వం సమ ర్పించాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్‌బాబు, ఎస్‌బిఎం జిల్లా కోఆర్డి నేటర్ మరియు మొయినొద్దిన్, ప్రభాకం రెడ్డి, శిక్షణను అందించారు. ఇట్టి కార్యక్రమంలో కె. రమేష్ దీన్ దయాల్ మండల పరిషత్ అధికారి మరియు అన్ని గ్రామాల పంచాయతీ టెక్నికల్ అసిస్టెంటుల పాల్గొన్నారు.

## దేశ ప్రజలు కేసిఆర్ పాలన కోరుకుంటున్నారు.

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, మార్చి 1, ప్రభాతవార్త:*



రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలును చూసి దేశ ప్రజలు సిఎం కేసిఆర్ పాలనను కోరుకుంటున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం నకిరేకల్ మండలం మంగలపల్లి గ్రామంలో రూ.25లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో అక్షరాభ్యాసాన్ని ప్రారంభించి బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఇద్దరికి రూ. 90వేల సిఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలో మీ అందరి ఆశీస్సులతో మూడోసారి ఎమ్మెల్యే అవుతానన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేసి ధైర్యంగా ఓట్లు అడుగుతామన్నారు. గతంలో ఏ నాయకుడు చెయ్యని అభివృద్ధి కేసిఆర్ చేశారు. రైతన్నల సంక్షేమం కోసం ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణలో ఉన్నాయి. నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతున్న మోడీ ప్రభుత్వానికి భంగపాటు తప్పదు అని అన్నారు.

## ప్రీతి ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

*కేతేపల్లి, మార్చి 1, ప్రభాతవార్త:*

కేతేపల్లి మండల కొత్తపేట గ్రామంలో వరంగల్ వైద్య విద్యార్థిని డాక్టర్ ప్రీతి మరణానికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బిఎస్పి మండల మహిళా కన్వీనర్ చందుపట్ల శృతి ఆధ్వర్యంలో కొత్తపేట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో విద్యార్థులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి డాక్టర్ ప్రీతి నివాళులు అర్పించారు. పూలమాలలు వేసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ర్యాగింగ్ నిరోధానికి కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని నినాదాలు చేశారు.ప్రీతి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కళాశాలల్లో యంటి ర్యాగింగ్ కమిటీలు నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కొవ్వూరి రంజిత్, మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, చందుపట్ల దిలీప్, మంద శ్యామ్, చింత శాంతి కుమార్, కందికంటి రాజశేఖర్, చందుపట్ల శ్రీను, చందుపట్ల లావణ్య, కందికంటి దీపిక, మంద పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలి

### జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి

*తిప్పర్తి, మార్చి 1, ప్రభాతవార్త:*




విద్యార్థులు వివిధ నైపుణ్యాలను పెంపొందించుకొని మానసిక వికాసం సాధించాలని జడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిప్పర్తిలో లయన్స్ క్లబ్ నల్లగొండ డైమండ్ వారి ఆధ్వర్యంలో వందేమాతరం ఫౌండేషన్ కార్యదర్శి ఎడ్మ మాధవరెడ్డి నిర్వహించిన విద్యా వికాసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి వ్యక్తి వికాసానికి అక్షరం అవసరమని ప్రతివారు చదువుకొని ప్రగతి సాధించాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు పాటించవలసిన పలు అంశాలను మాధవరెడ్డి తెలియజేశారు.విద్యా బోధనలో నూతన ఒరవడి తీసుకురావలనె సంకల్పంతో అక్షర వనంను ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చివనేని వెంకటమ్మ, సర్పంచ్ రొట్టెల రమేష్, మండల విద్యాధికారి కత్తుల అరుంధతి, మాజి సర్పంచ్ జాకటి మోష, లయన్స్ క్లబ్ సభ్యులు అలుగుబెల్లి పాపిరెడ్డి, మైల అశోక్‌రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీపతిరెడ్డి అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయులు చిటుప్రోలు సందానందం, శ్రీనివాసులు, బిక్షపతి, దామోదర్‌రెడ్డి, చక్రధర్, మంజులతారెడ్డి, జ్యోతి, హేమీమా, అంజలీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవ వైపు అడుగులు వేస్తున్న యువత

*నకిరేకల్, మార్చి 1, ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా నకిరేకల్ మండల కేంద్రంలో ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కింద ల్యాండ్ మార్క్ బిల్డర్స్ అండ్ బిల్డింగ్ ప్లానర్స్ పేరుతో గత కొద్ది కాలంగా నకిరేకల్ మండల ప్రజలకు సేవలు అందిస్తున్న మహమ్మద్ మతిన్ ఈరోజు తన వంతు సహాయంగా, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు శ్రవణ్ మరియు వంశీలకి ప్రిపరేషన్‌కి అవసరమైన స్టడి మెటీరియల్స్ అందజేయడం జరిగింది. తను మాట్లాడుతూ సమాజంలో యువకుల్లో మార్పు రావాలని కొంత స్వార్థం వదులుకొని తోటి విద్యార్థులకు తోటి వారికి సహాయం చేసే లక్షణం అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో సమ సమాజ స్థాపన చేయవచ్చని అభిప్రాయాన్ని తెలిపారు.

# నియోజకవర్గంలో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

*కోదాడ రూరల్, మార్చి 1 ప్రభాతవార్త*

నియోజకవర్గంలో పెండింగ్ పనులు అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నీటి సరఫ రాలో ఇరిగేషన్ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. గ్రామాల్లో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. పంచాయితీరాజ్, ఆర్అండ్బి పెండింగ్ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కరెంట్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఆయా శాఖల్లో పెండింగ్‌లో ఉన్న పనులకు కలెక్టర్ నిధులు మంజూరు చేశారు. వాటిని పూర్తి చేయాలని సూచించారు. రెవిన్యూ శాఖలో




పెండింగ్‌లో ఉన్న అర్జీలు పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో గ్రామాల్లో సీసీ రోడ్లకు మంజూరు కావడం జరిగిందన్నారకు. ప్రతి గ్రామానికి లక్షల నిధులు మంజూరై గ్రామాల్లో పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాలకు గ్రామ పంచాయితీ భవనాలకు నిధులు మంజూరు చేశామన్నారు. పనులు ప్రారంభించాలని ఆయన అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో బిటి రోడ్లకు రూ. 25 కోట్లు మంజూరయ్యాయని గుర్తు చేశారు. రోడ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని అధి కారులకు సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లను మార్చి నెల చివరి నాటికి పూర్తి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ హేమంత్ పటేల్, ఆర్డీవో కిషోర్‌కుమార్, ఎంపీపీలు చింతా కవితారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, బిందు నరేందర్‌రెడ్డి, యాతాకుల జ్యోతి మధుబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# అధికారమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలి

*కోదాడ రూరల్, మార్చి 1 ప్రభాతవార్త*



రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావ్ ఠాక్రే పిలుపునిచ్చారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు బుధవారం కోదాడకు వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటా ్లడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాహుల్‌గాంధీ చేసిన 3500 కిలోమీటర్ల కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేసిన పాదయాత్ర విజయవంతమైందన్నారు. ఈ పాదయాత్రలో రాహుల్ దేశ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజాకంటక విధానాలను ప్రజలకు తెలియజేశారన్నారు. మతాల పేరుతో దేశాన్ని ముక్కలు చేయడం కోసం ప్రయత్నిస్తున్న బిజెపి ప్రయత్నాలను అడ్డుకుని ప్రజలను ఐక్యం చేసేందుకు రాహుల్ యాత్ర కొనసాగించాడన్నారు. ఆ యాత్రకు అనుబంధంగా తెలంగాణలో ప్రతి చోట నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలు నిర్వహించాలన్నారు. రాహుల్ సందేశాన్ని ప్రతి కార్యకర్త గడప గడపకు అందించాలన్నారు. తెలంగాణ ప్రజలపై అభిమానంతో తమ నాయకురాలు సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణను ఏర్పాటు చేస్తే ఇక్కడ అధికారాన్ని చేపట్టిన టిఆర్ఎస్ రాష్ట్రంలో కుటుంబ పాలనను కొనసాగిస్తూ తెలంగాణ భవిష్యత్‌ను అంధకారంగా చేశారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి బిజెపి, బిఆర్ఎస్‌లు కాంగ్రెస్ పార్టీని నష్టపరిచేందుకు కలిసి ప్రయత్నిస్తున్నాయన్నారు. పాలనా సమయంలో ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఎన్నికల సమయంలో డబ్బును వెదజల్లి అధికారం చేజిక్కించుకోవచ్చని టిఆర్ఎస్, బిజెపిలు తప్పుడు ఆలోచనలు చేస్తున్నాయన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో ఈ రెండు పార్టీల కుట్రలను వారు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కార్యకర్తలు, ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే ఎన్నికలోల్ల తమ పార్టీ స్వంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జానారెడ్డి, వేణుగోపాల్, నిరంజన్‌రెడ్డి, శంకర్ నాయక్, బాలునాయక్, పద్మావతిరెడ్డి, పాల్వాయి స్రవంతిలు పాల్గొన్నారు

# సాయిబాబా మందిరానికి విరాళం

*నడిగూడెం, మార్చి 1 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో ఆషాడమాసంలో వచ్చే గురుపౌర్ణమి వేడుకలకు గాను శాశ్వత అన్నప్రసాద పథకం కింద మునగాల మండలం కృష్ణానగర్ గ్రామానికి చెందిన దాత వీరంరెడ్డి నారాయణమ్మ జ్ఞాపకార్థం భర్త వీరారెడ్డి, వారి కుమారుడు వెంకట్‌రెడ్డి మమత దంపతులు రూ. 11,116 విరాళాన్ని బుధవారం సేవా సమితి ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్యలకు అందజేశారు. ఈ సంద ర్భంగా ట్రస్టు సభ్యులు దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాసాని ఉపేందర్‌గౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ గల క్రీడాకారులను తయారు చేయాలి


*నడిగూడెం, మార్చి 1 ప్రభాతవార్త*



ఆలిండియా సివిల్ సర్వీస్ తెలంగాణ కబడ్డి జట్టు కెప్టెన్‌గా ఎంపికైన వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లపు నాగేశ్వరరావును బుధవారం మండలంలోని తెల్లబెల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శరత్‌బాబు మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుడు తెలంగాణ రాష్ట్రం తరపున కబడ్డి జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఆలిండియా సివిల్ సర్వీస్ టోర్నమెంట్‌లో ఆయన ప్రతిభను చాటి జట్టును గెలిపించి పాఠశాల పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డి క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇచ్చి వారు క్రీడల్లో రాణించేలా కృషి చేయాలన్నారు. క్రీడాకారుల్లో క్రీడా నైపుణ్యాలను శిక్షణ ద్వారా పెంపొందించాలన్నారు. ప్రతిభగల క్రీడాకారులను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భిక్షం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

*కోదాడ రూరల్, మార్చి 1 ప్రభాతవార్త*



పేదలందరికీ ఇళ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో లక్ష్మీపురం కాలనీ, శ్రీరంగాపురం, గుడిబండ కాలనీలో గల ప్రభుత్వ స్థలాలను 15 మంది లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ వెంకట్రావ్‌తో కలిసి ఆయన పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు ప్రభుత్వం ఇల్లు కట్టుకోవడానికి రూ. 3 లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. గుడిసెలు లేని తెలంగాణగా చూడడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమన్నారు. ప్రభుత్వ స్థలాలు ఎక్కడ ఉన్నా గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పేదలందరికీ పట్టాలు అందజేస్తామన్నారు. పేదల ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తామన్నారు. ప్రజల కోసం ప్రజల మధ్య ఉంటూ ప్రజల ప్రతి సమస్యను ముందుండి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, ఆర్డీవో కిషోర్‌కుమార్, ఎంపిపిలు చింతా కవితారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, బిందు నరేందర్‌రెడ్డి, యాతాకుల జ్యోతి మధుబాబు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిడి కిట్‌ల పంపిణీ

*నడిగూడెం, మార్చి 1 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీపీ, షుగర్ పేషెంట్లకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌సిడి కిట్‌ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాటా ్లడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా మందులను నెల నెలా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వైద్యులను సంప్రదించి క్రమం తప్పకుండా మందులు వాడితే రక్తపోటు, చక్కెర వ్యాధిని అదుపులో పెట్టుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం రాధ, ఆశా వర్కర్లు శ్రీలక్ష్మి, సునీత, లక్ష్మి, సైదమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సబిత, స్వర్ణలత, కొండలమ్మ, కవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

*నడిగూడెం, మార్చి 1 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కాగిత రామచంద్రాపురం ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒక్క రోజు పాత్ర పోషించి తోటి విద్యార్థులకు పాఠాలు భోదించారు. అంతే కాకుండా పలువురు విద్యార్థులు ప్రజాప్రతినిధులు, అధికారులుగా వ్యవహరించారు. ముగింపు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఇమామ్‌సాహెబ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత కుమారి, సత్య నారాయణరెడ్డి, అజ్మతుల్లా, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పది ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

కోదాడ టౌన్, మార్చి 1 ప్రభాతవార్త



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలని రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ సీతారాం పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బాలాజీనగర్‌లో గల గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహమును ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో మెరుగైన వసతులు కల్పిస్తుందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు 60 రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యా వసతి హాస్టల్స్ లో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం వసతి గృహ పరిసరాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిణి వంగపల్లి పద్మ, పాఠశాల సిబ్బంది సుజాత, స్వరూప, రేణుక, ఉషా, రెహనా, స్వాతి, ప్రమీల, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎండుతున్న వరి పొలాలను కాపాడాలని రైతుల ఆందోళన

అనంతగిరి, మార్చి 1 ప్రభాతవార్త



పొట్ట దశకు వచ్చిన వరి పొలాలు నీరు అందక ఎండిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయకట్టు పరిధిలోని చివరి గ్రామాల రైతులు కోదాడ – ఖమ్మం రహదారిపై గంటసేపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ ఆరే 2 మేజర్ పరిధిలోని చివరి గ్రామాలైన మొగలాయికోట, శాంతినగర్, లక్కవరం, తమ్మర, గోండ్రియాల, చిమిర్యాల, కొత్తగూడెం గ్రామాల రైతులు పంటలు చేతికొచ్చే చివరి దశలో నీరు అందక ఎండిపోయే పరిస్థితి నెలకొందని, అధికారులకు ఎన్నిసార్లు సమస్యను విన్నవించినా పరిష్కరించడం లేదన్నారు. గత్యంతరం లేకర రోడ్డుపై ధర్నాలు చేస్తున్నామని, ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి రైతుల పంట పొలాలను కాపాడాలన్నారు. రైతులు చేస్తున్న ధర్నా విషయం తెలుసుకున్న ఎన్నెస్పీ ఎస్ఈ నరసింహారావు హామీ మేరకు ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా రైతులందరూ పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వారికి అందజేశారు. ఈ ఆందోళనలో నెల్లూరి నర్సింహారావు, కమతం సైదయ్య, మందారపు నాగేశ్వరరావు, వేమూరి శ్రీనివాసరావు, కిరణ్‌రెడ్డి, భాస్కర్, శివాజీ, వరప్రసాద్, రాంబాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రేపాల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు

మునగాల, మార్చి 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని రేపాల గ్రామంలో వేంచేసి యున్న శ్రీ స్వయంభు లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ పోనుగోటి రంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు తెలిపారు. ఈ నెల 6వ తేదీన స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మునగాల, మార్చి 1 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి పాలక మండలి ప్రమాణ స్వీకార రోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వెంకటేశ్వరస్వామి దీవెనలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు. భగవంతుని ఆశీస్సులతో ఈ ప్రాంతం పసిడి పంటలతో వర్ధిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొప్పుల వీరమ్మ, దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఈవో తుమ్మల వెంకట చలపతి, ఆలయ అర్చకులు కందవాల శ్రీనివాసాచార్యులు, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోదాటి వెంకన్న, ఉప్పుల ఇంద్రారెడ్డి, వేనేపల్లి రమేష్‌బాబు, మోహన్‌రెడ్డి, బొంతు వంశీ, దస్తగిరి, యూసుఫ్, నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వర్గీకరణ సాధించి అమరవీరులకు అంకితం చేస్తాం

కోదాడ టౌన్, మార్చి 1 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ సాధించి అమరవీరులకు అంకితం చేస్తామని ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము, కొండపల్లి ఆంజనేయులు మాదిగలు అన్నారు. బుధవారం మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ పట్టణ ఇంచార్జి ఏపూరి సత్యరాజు మాదిగ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ పోరాటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లనే ఎందరో మాదిగ ఉద్యమ వీరులను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని ఉధృతం చేసి వర్గీకరణను సాధిస్తామన్నారు. మాదిగ రిజర్వేషన్లు సాధించి అమరవీరులకు అంకితం చేస్తామన్నారు. ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మాదిగలకు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎలమర్తి రాము, కొండపల్లి ఆంజనేయులు, చుక్క గోపి, కాంపాటి ప్రసాద్, మీసాల సుధాకర్, పాముల శ్రవణ్, కాంపాటి పావయ్య, తడికమల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల వాసి చెరుపల్లి కవితకు డాక్టరేట్

చిట్యాల, మార్చి 1 ప్రభాతవార్త



పట్టణానికి చెందిన చెరుపల్లి శేషగిరి కమలమ్మల కుమార్తె చెరుపల్లి కవితకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం శ్రీశైల ప్రాంగణంలో ఆచార్య పెద్దారపు చెన్నారెడ్డి పర్యవేక్షణలో తెలంగాణ సాయుధ పోరాటంలో ఆరుట్ల దంపతుల పాత్ర – ఒక పరిశీలన అనే అంశంపై చేసిన పరిశోధనకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కవితకు గత నెల 28న డాక్టరేట్ ప్రకటించింది. కవిత ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర శాఖలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నది. కవిత తన పాఠశాల విద్యను పట్టణంలోని అరవింద ఉన్నత పాఠశాలలో, ఇంటర్ రవి జూనియర్ కళాశాల చిట్యాలలో, డిగ్రీని ప్రభుత్వ డి గ్రీ కళాశాల రామన్నపేటలో పీజీని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి పూర్తి చేశారు. కవితకు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తంగెడ కిషన్‌రావు, రిజిస్ట్రార్ బట్టు రమేష్, పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య పెద్దారపు చెన్నారెడ్డి, శ్రీశైల శాఖ పీఠాధిపతి ముసుగు శ్రీనివాసరావు, ఆ శాఖ ఇతర ఆచార్యులు, భర్త ఈసారపు సైదులు అభినందించారు.

## మృతులకు సిపిఎం నాయకుల నివాళి

చిట్యాల రూరల్, మార్చి 1 ప్రభాతవార్త



మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు పెద్దబోయిన వీరయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ జిల్లా నాయకులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్యలు బుధవారం మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వీరయ్య మృతి పార్టీకి తీరని లోటని, కడవరకు కమ్యూనిస్టుగా పనిచేశారని, ఆయన సేవలను కొనియాడారు. అదే విధంగా మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ గ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. వారి వెంట పార్టీ రూరల్ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, మండల నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ, ఐతరాజు నరసింహ, రుద్రారపు పెద్దులు, బెలిజ మల్లయ్య, కురుపాటి లింగయ్య, మాజీ సర్పంచ్ మేడి పాపయ్య, మిడిదొడ్డి భిక్షం, యాదయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ తిరుమలనాధ స్వామి కళ్యాణ మహోత్సవం

చిట్యాల రూరల్, మార్చి 1 ప్రభాతవార్త



మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో కొండపైన కొలువైన శ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం కన్నుల పండుగగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణం కమనీయంగా జరిగింది. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, ఎంపిటిసి ముద్దసాని నీత వెంకటరమణారెడ్డి, ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి, ఉపసర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం, ఆలయ చైర్మన్ బాలగోని రాజు, అర్చకులు శ్రీనివాసశర్మ, సింగిల్‌విండో చైర్మన్ రుద్రారపు భిక్షపతి, ఆరెగూడెం సర్పంచ్ ఆరూరి లాలమ్మ స్వామి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్, కొలను సతీష్‌గౌడ్, ఏదుళ్ల రాంరెడ్డి, పొట్లపల్లి చిన్నస్వామి, మర్రి గోపాల్, బత్తుల శ్రీరంగం, చింతకింది తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నల్లగొండ అర్బన్, మార్చి 1, ప్రభాతవార్త:



నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామ బిజెపి ఉపాధ్యక్షులు చందుపట్ల రమేష్ అకాలంగా మరణించారని తెలిసిన వెంటనే వెళ్ళి వారి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి కుటుంబ సభ్యులను మనోధైర్యంగా ఉండాలని వారికి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి రూ. 15వేలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చిన బిజెపి నాయకులు డా॥ నాగం వర్షిత్ రెడ్డి మరియు గ్రామ కార్యకర్తలు విశాల్, అశోక్, శ్రీనివాస్, ప్రశాంత్, బాకీ నర్సింహ్మ, పిన్నింటి నరేందర్‌రెడ్డి, నల్లగొండ భిక్షం, శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తున్నాం

### -మోత్కూర్ విద్యుత్ శాఖ ఏడీఈ బాలు

*గుండాల (ప్రభాతవార్త):*

వ్యవసాయ రైతాంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని మోత్కూర్ విద్యుత్ శాఖ ఏడీఈ బాలు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎక్కడైనా ఓవర్ లోడ్ సమస్యలతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే తక్షణమే మర మ్మతులు చేపట్టి 24 గంటలలోపు తిరిగి అమర్చుతున్నామన్నారు. సాంకేతిక కార ణాలతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే తప్ప మిగతా సంద ర్భాల్లో రైతులకు ఎటువంటి అంతరాయం కలవకుండా రైతులకు విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. విద్యుత్ సమస్య ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఏ ట్రాన్స్ ఫార్మర్ మీదనైనా అనధికారికంగా విద్యుత్ సరఫరాను వాడుకుంటున్న రైతులు 4 డిడీలు చెల్లిస్తే రైతులకు కొత్త విద్యుత్ ట్రాన్ఫార్మరును అందుకు సంబంధించిన పరికరాలను సరఫరా చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ పేర్కొన్నారు.

## ఎంఎల్‌సి అభ్యర్థి ప్రచారం

*తిరుమలగిరి 01 (ప్రభాతవార్త)*



మహబూబ్‌నగర్, హైద్రాబాద్, రంగారెడ్డి ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలలో ఎంఎల్‌సి అభ్యర్థి మాణిక్‌రెడ్డి గెలుపు కోసం మేడ్చల్ జిల్లా సిఎంఆర్‌సి ఐటి కళాశాలలో తిరుమలగిరి యుటిఎఫ్ ఉపాధ్యాయులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండలశాఖ అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానం ప్రైవేట్ రంగంలోకి జీవితకాలం ఉద్యోగాలు చేయవలసిన పరిస్థితిలో ఏర్పడ్డాయన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రైవేట్ సంస్థల్లోనైన ఒకే రకమైన హక్కులు బాధ్యతలు వర్తింప చేయాలన్నారు. అందుకే ప్రైవేట్ విద్యా సంస్థలు సిద్ధంగా లేవని అన్నారు. ప్రభుత్వాలు కూడా ప్రైవేట్ విద్యా సంస్థలపై ఒత్తిడి పెంచి అమలు చేయించుటకు చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేవన్నారు. ఉపాధ్యాయ సమస్యలపైన నిరంతరం పోరాటం చేసే ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు బేస్‌లో పనిచేసే అందరికి ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని కోరే మాణిక్‌రెడ్డి సిరియల్ నెంబర్ 17 పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి రమేష్, సూర్యాపేట జిల్లా కోశాధికారి వెంకటయ్య, సూర్యాపేట అడక్ కమిటి మెంబర్ చిలుకల రమేష్, తిరుమలగిరి మండల ప్రధాన కార్యదర్శి వి.ఎల్.ఎన్. చార్యులు, మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నెంబర్ 251లో 32 గుంటలు మాదే

*తిరుమలగిరి 01 (ప్రభాతవార్త)*



తిరుమలగిరి మున్సిపాల్టీలోని మాలిపురం గ్రామానికి చెందిన గంట జనార్ధన్‌రెడ్డి లేట్ కుమారుడు గంట వెంకటరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ సర్వే నెంబర్ 251లో 32 గుంటలు మా నాన్న గారి పేరు మీదనే ఉన్నదని మా నాన్న గారు చనిపోవడంతో పౌతి ద్వారా రిజిస్ట్రేషన్ చేయించు కుందామన్న క్రమంలో సంకేపల్లి జగదీశ్వర్‌రెడ్డి వచ్చి దౌర్జన్యంగా మా భూమిలో చెట్లను తొలగిస్తున్నాడని ధరణి పోర్టల్లో 251/1లో 352 గుంటలు 259లో 11 గుంటలు 250లో 11 గుంటలు మొత్తం ఒక ఎకరా 14 గుంటలు భూమి ఉందన్నారు. మా భూమిలో చెట్లు తొలగిస్తున్న వారిపై మండల తహసీల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

## దళిత బంధు పథకంలో మంజూరైన చికెన్ సెంటర్ ప్రారంభం

*తిరుమలగిరి 01 (ప్రభాతవార్త)*

తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రానికి చెందిన పోతరాజు విజయ్‌కుమార్‌కు దళిత బంధు పథకం కింద మంజూరైన చికెన్ సెంటర్‌ను హైద్రాబాద్‌లో మున్సిపాల్టీ చైర్మెన్ పోతరాజు రజిని రాజశేఖర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ సహకారంతో అమలైన దళిత బంధు పథకాన్ని అమలయ్యే విధంగా కృషి చేశారని అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓట్ల కోసమే ప్రజలను మభ్య పెట్టే పథకాలు

*చిట్యాల రూరల్, మార్చి 1 (ప్రభాతవార్త)*

సీఎం కెసిఆర్ ఓట్ల కోసమే ప్రజలను మభ్యపెట్టే పథకాలను అమలు చేస్తున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు ఆరోపించారు. మండలంలోని పిట్టంపల్లి, చిన్నకాపర్తి గ్రామాల్లో జరిగిన ప్రజా గోస – బిజెపి భరోసా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ పేద ప్రజల కోసం 350కు పైగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఈ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ అమలు చేయకుండా పేద ప్రజలను దూరం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నిజాం నిరంకుశ కెసిఆర్ అరాచక పాలనను అంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై ఉండాలన్నారు. 1200 మందికి పైగా విద్యార్థులు, యువకులు ఆత్మబలిదానం చేసుకుంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, తదనంతరం రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రాష్ట్రంలో ప్రజలు గుర్తుకు వస్తారని, గత ఎన్నికల్లో సీఎం కెసిఆర్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల గోస వినడానికి బిజెపి పార్టీ గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజల బాధలు తెలుసుకుంటూ వారికి భరోసా కల్పించే




కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి బిజెపిని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పోట్లపల్లి నర్సింహ, శక్తి కేంద్ర ఇంచార్జి నాగాచారి, బూత్ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ, జనార్ధన్, పాలిమేర శ్రవణ్, నాయకులు ప్రభాకర్, కృష్ణయ్య, నర్సింహ, వెంకన్న, సత్తయ్య, వెంకటేశం, మురళి, రవి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కంచాలని ధర్నా

*చిట్యాల రూరల్, మార్చి 1 (ప్రభాతవార్త)*


మండల పరిధిలోని వెలిమినేడు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే కనీసం నెలకొక రోజు సమావేశం కూడా నిర్వహించడం లేదన్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీవోలు గత నెలలో గ్రామపంచాయితీ సమావేశం నిర్వహించలేదన్నారు. సిబ్బంది జీతాలు రావడం లేదని వారు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదని, మరో వైపు గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదన్నారు. అడిగితే కాంట్రాక్టు వాళ్ల




వేయాలంటున్నారని ఆరోపించారు. నెలలు గడుస్తున్నా వీధులు చీకట్లోనే మగ్గుతున్నాయన్నారు. గ్రామంలో కోతులు, కుక్కల బెడద ఎక్కువైనా పట్టించుకునే నాధుడే లేరన్నారు. గ్రామంలో రెగ్యులర్ పంచాయితీ కార్యదర్శిని నియమించాలన్నారు. ఆరూరి శ్రీను మాట్లాడుతూ నియమ నిబంధనల ప్రకారం ప్రతి నెల సమావేశం నిర్వహించి గ్రామ ప్రజల సమస్యలు చర్చించి పరిష్కరించాల్సి ఉండగా సమావేశాలు నిర్వహించకపోవడం దురదృష్టకరమన్నారు. గ్రామపంచాయితీ సమావేశాలు నిర్వహించని సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీవోపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సూరకంటి రాంరెడ్డి, ఆరూరి శంభయ్య, పార్టీ గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్, దేశబోయిన నరసింహ, ఆరూరి దుర్గయ్య, బసవయ్య, గడ్డం నర్సిరెడ్డి, ఆరూరి నరసింహ, బొంగు స్వామి, యాదయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు గోలి సాయికిరణ్, ఆరూరి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు లేక సమ్మెకు దిగిన పారిశుద్ధ్య సిబ్బంది

*వలిగొండ (ప్రభాతవార్త):*



గ్రామపంచాయితీ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి గత 3 నెల నుండి జీతాలు అందక పోవడంతో తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్నారు. వేతనాలు అందక పోవడంతో బుధవారం పారిశుద్ధ్య సిబ్బంది సమ్మెకు దిగారు. సమ్మెకు దిగడంతో రోడ్లపై ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోయింది. రోడ్లన్ని ఒక్క రోజుకే కంపుమయ్యాయి. పారిశుద్ధ్య సిబ్బంది నిరసన తెలియజేసి ఎంపీడీఓ గీతారెడ్డి, సర్పంచ బోళ్ల లలిత శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్‌కు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలమని, ఎక్కడ ఏమిలేకనే గ్రామపంచాయితీ పని చేస్తున్నామని, 3 నెలల నుండి జీతాలు రాకపోవడంతో పిల్లల ఫీజులు కట్టలేక, కనీసం కూరగాయలు కొనుకోలేని దీన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మధు, రాజు, ఆంజనేయులు, రాము, శంకరయ్య, స్వామి, లలిత, రేణుక, మారయ్య, సాయిలు, శ్రీరాములు, నర్సింహ, లింగమ్మ, బానుసుద, భారతమ్మ, ఎల్లమ్మ, శ్రీశైలం, మల్లలమ్మ, ఉప్పలయ్య, సుగుణ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

*వలిగొండ (ప్రభాతవార్త):*

మండలంలోని గొకారం గ్రామానికి చెందిన నలుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నూకల జయమ్మ, కొండ శ్రీలతకు 30వేలు, గంజి లావణ్యకు 32వేలు మంజూరి అయిన చెక్కులను బుధవారం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కనికరపు రాము, కందారపు సురేష్, నారి రమేష్, నత్తి బాలస్వామి, నారి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*వలిగొండ, (ప్రభాతవార్త) :*



నెమలికాల్వలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన లారీడ్రైవర్ వంగాల భానుప్రకాష్ కుటుంబానికి ఇదే గ్రామానికి చెందిన స్వామి వివేకానంద లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.1.15లక్షల ఆర్థిక సహాయం బుధవారం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు నిలుగొండ వెంకటరాజుగౌడ్, ఉపాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు గాదె వెంకటేష్, వంగాల నాగరాజు, వంగాల రాము, సాయిరాం, నిలుగొండ శ్రీనివాస్, గాదె రమేష్, వంగాల భాస్కర్, వంగాల అంజయ్య, మచ్చి శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారామ విగ్రహ ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

*మోత్కూరు, (ప్రభాతవార్త) :*

శ్రీసీతారామ విగ్రహ ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవ కరపత్రాలను మోత్కూరు ఎస్సై జానకిరామ్ బుధవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మహోత్సవ వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బద్దం రామ్‌నర్సింహారెడ్డి, కాగితాల నర్సిరెడ్డి, ఆలయ పూజారి సూరిబాబుశర్మ, బద్దం రామనర్సింహారెడ్డి, దంతూరి క్రిష్ణ, పల్లెర్ల వెంకన్నగుప్త, పోచం కన్నయ్య, బిళ్ళపాటి గోవర్ధన్‌రెడ్డి, సకినాల వివేక్‌పటేల్,



# ఆయిల్‌ఫామ్ సాగుపై ఎక్కువ మక్కువ చూపుతున్న రైతులు లాభదాయకం

మర్రిగూడ, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)

ఆయిల్‌ఫామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉన్నందున రైతులంతా ఎక్కువ మక్కువ చూపుతున్నారని మండల ఉద్యాననవ అధికారిణి శ్వేత పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన రైతుల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. ఆయిల్‌ఫామ్ సాగుకు అయ్యే ఖర్చు వివరాలు, ప్రభుత్వ రాయితీలను వివరించారు. ఆయిల్‌ఫామ్ సాగు చేసే ఎస్సీ, ఎస్టీ రైతులకు నూరు శాతం, బిసి, సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాత ం రాయితీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో



ఒక ఎకరానికి 57 మొక్కలు నాటుకోవచ్చుని, ఎకరానికి పంట దిగుబడి 10-14 టన్నుల వరకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. మొదటి నాలుగు సంవత్సరాలు దిగుబడి ఉండదని ఇందుకు ప్రభుత వ ం ప్రోత్సాహకంగా ఎకరాకు అంతర పంటల సాగుకు గాను 4200 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు చెల్లిస్తుందన్నారు. ఇప్పటికే మండలంలో 9 మంది రైతులు 59 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసినట్లు తెలిపారు. ఇంకా ఆసక్తి గల రైతులు తమ వివరాలను సంబంధిత అధి కారులను స ంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో కరంటోతు దేవ్లా రాథోడ్, కరెంటోతు దీక్షిత్ రాథోడ్, శివదాత్రి రాథోడ్, రవి అభిజిత్‌రెడ్డి, రవి నర్సింహారెడ్డి, అడవెల్లి శ్రీధర్‌రెడ్డి, అడవెల్లి స్వాతి, నర్రి నవీన్‌కుమార్, పిట్ట విజయేందర్‌రెడ్డిలు తమ భూముల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నట్లు తెలిపారు.

# గంజాయి కేసులో ఐదుగురు అరెస్టు

నల్లగొండ టౌన్, మార్చి 1 (ప్రభాతవార్త)



గత కొంత కాలంగా పట్టణంలో గంజాయికి బానిసై జల్సాలకు అలవాటు పడి ఈజీగా డబ్బులు సంపాదించాలని ఐదుగురు యువకులు పథకం వేసి ఒరిస్సా నుండి స్థానికంగా అమ్మాలని నిర్ణయించారు. బుధవారం నమ్మదగిన సమాచారంతో విద్యుత్‌నగర్ కాలనీలో ఒక రూమ్‌లో యువకులు గంజాయి అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు టూటౌన్ సిఐ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు టూ టౌన్ ఎస్‌ఐలు రాజశేఖర్‌రెడ్డి, సైదులు తమ సిబ్బంది శంకర్, బాలకోటి, సత్యనారాయణలు వెళ్లి నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నించగా వారి రాకను గమనించిన పారిపోతుండగా వెంబడించి పట్టుకుని విచారించి 3 కెజిల గంజాయిని స్వాధీనం చేసుకుని తహసీల్దార్ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించారు. వారు చెప్పి వివరాల ప్రకారం ఆర్జాలబావి దాబా దగ్గర ఒక రూములో మరొక ముగ్గురు వ్యక్తులను వారి వద్ద నుండి మరొక 3 కెజిల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# అంబలి పంపిణీ

నల్లగొండ టౌన్, మార్చి 1 (ప్రభాతవార్త)



లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా తమ వంతు ప్రయత్నంగా ప్రయాణీకులకు ఉచితంగా అంబలిని పంపిణీ చేయాలని నిర్ణయించి బుధవారం లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ తీగల మోహన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్నందున మండుతున్న వేడికి సమాజంలోని చాలా మంది వ్యక్తులకు సవాలుగా మారుతున్నందున ఎండల తీవ్రత నుండి ఉపశమనం పొందేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. జూన్ 30 వరకు ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, డిపో మేనేజర్ రామో మ్రోహన్‌రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జిల్లా దశరథ, రీజియన్ చైర్‌పర్సన్ సామ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ ఎస్ఐ సైదాబాబు జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్డ్

మర్రిగూడ, మార్చి 1 (ప్రభాతవార్త)




మర్రిగూడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సైదాబాబు మంగళవారం రాత్రి జిల్లా హెడ్‌క్వార్టర్‌కు బదిలీ అయినట్లు సమాచారం, మునుగోడు ఉప ఎన్నికలకు ముందు శాంతిభద్రతల దృష్ట్యా చిట్యాల నుండి మర్రిగూడకు బదిలీ అయ్యారు. ఉప ఎన్నికల్లో భాగంగా మండలంలోని ప్రతి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పలువురి మన్న నలు పొందారు. మండలంలో సుమారు ఆరు నెలలు విధులు నిర్వహించిన అనంతరం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా హెడ్ క్వార్టర్‌కు అటాచ్ చేశారు.

# దివీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

చిట్యాల రూరల్, మార్చి 1 (ప్రభాతవార్త)



మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో దివీస్ లేబోరేటరీస్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ ప్రారంభించారు. వైద్యులు శశిధర్ నేతృత్వంలో వైద్య సిబ్బంది 293 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాభివృద్ధికే కాకుండా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు దివీస్ పరిశ్రమ యాజమాన్యం వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నర్సింహారావు, దినేస్, పరిశ్రమ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, జి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నల్లగొండ టౌన్, మార్చి 1 (ప్రభాతవార్త)

పరిమితికి మించి ఆటోలో విద్యార్థులను, ప్రయాణీకులను తీసుకెళ్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి బడి పిల్లలను, ప్రయాణీకులను తీసుకెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా పరిమితికి మించి బడి పిల్లలను, ప్రయాణీకులను ఆటోలలో సామర్థ్యానికి మించి తరలిస్తే వారి వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామన్నారు. ప్రమాదాల నివారణ కొరకు ప్రతి రోజు క్రమం తప్పకుండా జిల్లా వ్యాప్తంగా సరైన పత్రాలు, ట్రిపుల్ డ్రైవింగ్, నో హెల్మెట్, నో లైసెన్స్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని, వాహనదారులు సరైన డాక్యుమెంట్లు తమ వెంట ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘ సమావేశం

మునుగోడు, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)




భవన నిర్మాణ కార్మిక సంఘం మండల జనరల్ బాడీ సమావేశం ఈదా యాదయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఆఫీస్‌లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులు వెంటనే రిలీజ్ చేయాలని, 50 సంవత్సరాలు నిండిన కార్మికునికి నెలకు రూ. 5 వేలు పెన్షన్ ఇవ్వాలని కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరిగినా ప్రభుత్వం వారిని ఆదుకుని కుటుంబానికి తగిన ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, అర్హులైన ప్రతి కార్మికునికి ప్రభుత్వపరంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు లేని కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఎఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి బెల్లం శివయ్య, బీమనపల్లి స్వామి, యాసరాని వెంకన్న, దొమ్మాటగిరి మాలాద్రి, ఏర్పుల నరసింహా, రమణయ్య, పందుల చిన నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

చండూరు, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని నేర్మట గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగిళ్ల కృష్ణయ్య, కలమ్మల కుమారుడు బుధవారం జరిగిన వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పాల్వాయి స్రవంతి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డిలు హాజరై నూతన దంపతులైన నాగిళ్ల స్వామి, సౌమ్యలను వారు ఆశీర్వదించారు.

# బాల్య మిత్రునికి ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, మార్చి 1 (ప్రభాతవార్త)



చిన్ననాటి స్నేహితుని భార్య చికిత్సకు తోటి మిత్రులు అండగా నిలిచారు. మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కూరాకుల సురేష్ భార్య మమత గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న అదే గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సురేష్‌తో కలిసి చదువుకున్న 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కలిసి సేకరించిన రూ. 40 వేల నగదును బుధవారం సురేష్ దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బైకాని నాగరాజు, గోలి మహేష్, మేడి రాజు, కిరణ్, లింగస్వామి, పాండు, అనిత, సరస్వతి, నాగేశ్వరి, సాయి, శ్రవణ్, నగేష్, సత్తయ్య, విజయచ్, నరేష్, లోకేష్, శివ, నాగేష్, నరేష్, పారిజాత, విజయ, సరిత, ప్రసాద్, హరి, శ్రీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదే భూమి చదును చేసుకుంటున్నాం

తిరుమలగిరి 01 (ప్రభాతవార్త)

కోర్టు తీర్పు ప్రకారం మాకు వచ్చిన భూమిని మేము చదును చేసుకుంటున్నామని తిరుమలగిరి మున్సిపాలిటీకి చెందిన సంకేపల్లి జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 251లో ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. ఈ భూమి గతంలో ఫారెస్ట్ నర్సరీకి లీజుకు ఇచ్చానని ఫారెస్ట్‌కు సంబంధిత అధికారులు జెసిబితో తొలగిస్తున్న జెసిబి పనులను నిలిపివేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కోర్టు కేసులు జరిగి ఇరు పక్షాల అంగీకారంతో తీర్పు వచ్చిందని వచ్చిన సర్వే నెంబర్లలోనే చెట్లను తొలగిస్తున్నామని ఆయన చెప్పారు. నర్సరీ ఉన్నది సర్వే నెంబర్ 259లో మాకు ఏలాంటి సంబంధం లేదన్నారు. మా భూమిని మేమే కోర్టు తీర్పు ప్రకారం చదును చేస్తున్నామన్నారు.



# మహిళా కానుకగా గ్యాస్ ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వం

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి**



మోత్కూరు ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలలో ఎన్నికలు జరిగినప్పుడు నిశ్శబ్దలంగా ఉండి ఎన్నికలు కాగానే గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి దేశంలో పేద కుటుంబాల నడ్డి విరచడం మోడీ ప్రభుత్వానికి అలవాటు అయిందని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు. బుధవారం మోతూకర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు కానుకగా ఇజెపి అధికారంలోకి రాకముందు రూ.400 ఉన్న సిలిండర్ రూ.1,160కు పెంచిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందని పేద ప్రజల కష్టాలు పంచుకుని అండదండగా ఉంటామని మాట ఇచ్చిన బిజెపి అంబానీ ఆదాని ఆస్తులు పెంచడం తప్ప చేసింది ఏమి లేదని ఆయన అన్నారు. 9 సంవత్సరాలు అన్ని రంగాలలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందిన ఉజ్వల స్కీంలో పేదలకు న్యాయం చేస్తామని చెప్పి నిత్యవసర సరుకుల ధరలు పెంచుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తూ ఎన్నో పథకాలకు తూట్లు పొడిచిందని నరేంద్ర మోడీ అమిత్ షా 2000 సహకార కొత్త సంగాలను ఏర్పాటు చేస్తా అని అనడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు, మహిళా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న తీర్పు నిరసనగా ఈనెల మూడున యాదాద్రి భువనగిరి జిల్లా అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి కంఏద్ర ప్రభుత్వం దిష్టిబమ్మలను దగ్ధం చేయాలని బిఆర్ఎస్ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. మత తత్వ బిజెపిని ఎదుర్కోవడానికి లౌకిక శక్తులు కలుపుకుని పోరాటం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మోత్కూర్, అడ్డగూడూరు మండలాల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కొండా సోమల్లు, టీమేగారెడ్డి, ఈసీ సెల్ అధ్యక్షులు పానుగుల విష్ణు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నాగయ్య, టిఆర్ఎస్ మండల కార్యదర్శి గజ్జి మల్లేశం, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మర్రి అనిల్, క్రాంతికుమార్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత తదితరులు పాల్గొన్నారు.

# వైద్యఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**-బిజేపీ జిల్లా అధ్యక్షుడు పీ.వీ.శ్యాంసుందర్‌రావు**



బీ.బీ నగర్ ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు రోగాల భారిన పడితే అప్పులు చేసి, ఆస్తులు అమ్ముకుని వైద్యం చేయించుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పీ.వీ. శ్యాం సుందర్‌రావు విమర్శించారు. బీబీ నగర్ మండల కేంద్రం పోచంపల్లి చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ ఉచిత నమోదు కార్యక్రమాన్ని ప్రారం భించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఉచిత నమోదు సౌకర్యాన్ని ప్రతి క్కొరూ వినియోగించు కోవాలని సూచించారు. 2018వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డ్ పథకం ప్రవేశపెట్టినప్పుడికి తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా తెరాస ప్రభుత్వం అడ్డుకోని ప్రజలకు అన్యాయం చేసిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూ.5లక్షల వరకు ఉచిత వైద్య సౌకర్యం గల ఈ కార్డును ప్రజలందరూ ఉపయోగించు కోవాలన్నారు. పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉచిత నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం రాష్ట్ర కోశాధికారి అంబటి తరుణ్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంకూరి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ధనమోని వెంకటేష్, బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట నవీన్‌కుమార్, బిజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బొమ్మగోని విశ్వనాథ్, వేంపటి సుదర్శన్, ముదల మల్లేష్, ఆకుల సాయికుమార్, వంగూరి పరంకుశం, చేవ్వగొని గణేష్, నాగబోయిన సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కట్టమైసమ్మ ఆలయ పున: నిర్మాణానికి భూమి పూజ

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో ఎన్నారై పైళ వెంకట్‌రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న శ్రీ కట్టమైసమ్మ దేవతకు గ్రామ పెద్దల పూజలు చేసి ఆలయ పున:నిర్మాణానికి భూమి పూజలు పురోహితులు ఆదిత్య శర్మ పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు సుఖవాంతులతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నరసింహ, ఉపసర్పంచ్ మెట్టు కొండల్‌రెడ్డి, నాయకులు పైళ్ల రాజవర్ధనరెడ్డి, చెరుకు శివయ్య గౌడ్, పైళ్ల మోహన్ రెడ్డి, బొక్క బుచ్చిరెడ్డి, కోమ్మగాని జంగయ్య, బాలకృష్ణ, ఎల్లస్వామి, కృష్ణయ్య, శంకరయ్య, పరిపూర్ణాచారి, స్వామి, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల సకాలంలో చెల్లించకపోతే నల్లా కనెక్షన్ బంద్

మోత్కూరు, ప్రభాతవార్త : ముస్సిపల్ కమిటీ ఆదేశాలనుసారం మోత్కూరులోని వడ్డెర కాలనీలో ఇంటి పన్నుల బకాయిలు ఎక్కువగా ఉన్నటువంటి గృహ యజమానుల నల్లా కనెక్షన్‌లను ముస్సిపల్ సిబ్బంది బుధవారం తొలగించారు .ఈ సందర్భంగా ముస్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ .. 2022 -2023 ఆర్ధిక సంవత్సరం మార్చి 31తో ముగుస్తున్నందున పట్టణ ప్రజలందరూ ఇంటి పనులను, నల్లా బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. ఇంటిపన్నులు, నల్లబిల్లులు చెల్లించని గృహ యజమానుల నల్ల కనెక్షన్‌లు తొలగించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ బీసు రాంబాబు, జీ.విక్రంరెడ్డి, ఎం.భీముడు, కే.లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కామునిగూడెంలో బొడ్రాయిపూజ

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :



మండల కేంద్రం గ్రామపంచాయతీ పరిధిలోని కామునిగూడెంలో బుధవారం బొడ్రాయి నాభిశిల పునఃప్రతిష్టాపన భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ డి.నవ్య, మాజీ సర్పంచ్‌లు నాయకులు బీసు చంద్రగౌడ్, యాస లక్ష్మారెడ్డి, లోడి లావణ్య, లోడి శ్రీను, లోడి నాగమ్మ, లోడి అయిలయ్య, బొబ్బల అంజిరెడ్డి, మల్లేశం, వి.శేఖర్, అఖిలపక్ష నాయకులు ఆర్.గోవర్ధన్, బి.ఇంద్రారెడ్డి, కోరె వెంకన్న, లోడి వెంకటయ్య, పీ.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీపై సమీక్ష

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :



మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పథకం అమలుపై బుధవారం ఎంపీడీవో యాదగిరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు , పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో కూలీలకు పనిదినాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీవో పద్మావతి, ఏపీవో బి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



టీపీసీసీ ఉపాధ్యక్షురాలు బంద్రు శోభారాణి కుమారుడు వికాస్ వివాహము నాగోల్ శుభం కన్వర్షన్ హాల్‌లో బుధవారం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో తుర్కపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, రుస్తాపూర ఎంపీఈసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల శేఖర్‌రెడ్డి, ధనావత్ సురేష్‌నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు పిడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ మహదేవన్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్య క్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి సమస్యలు ఉన్నావారు కంటి పరీక్షలు నిర్వహించుకుని కంటి అద్దాలను, మందులను ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహావిష్ణు అలంకారంలో, గరుడ వాహన సేవపై యదగిరీషుని దర్శనం

## యదగిరీషుని దర్శనం

### -బ్రహ్మోత్సవాలలో ముగిసిన అలంకార సేవలు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

శ్రీయాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్స వాలలో భాగంగా బుధవారం శ్రీ స్వామి వారు శ్రీ మహావిష్ణు అలంకారంలో స్వామి వారి బ్రహ్మోత్స వాలలో భాగంగా బుధవారం శ్రీ స్వామి వారు శ్రీ మహావిష్ణు అలంకారంలో గరుడ వాహన సేవపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం స్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీ మహావిష్ణు అలంకారం గావించి గరుడ వాన సేవలో అలంకరించి ప్రధాన అర్చకులు





నల్లంతిగల్ లక్ష్మీనరసింహా చార్యులు ఆధ్వర్యంలో ఆజ్ఞాచార్యులు ఉప ప్రధానార్చకులు అర్చక బృందం, పారాయనేకులు అత్యంత వైభవంగా ఆలయ మాడవీధులలో ఊరేగించారు. ఈ వేడుకలలో చైర్మన్ నరసింహమూర్తి, ఈవో గీత, డీఈఓ దోర్బల భాస్కర శర్మ, ఏఈఓ రామ్మోహన్, గజ్వేల్ రమేష్‌బాబు, గట్టు శ్రవణ్‌కుమార్ గుప్తా, సూపరిండెంట్ సురేందర్‌రెడ్డి, శ్రవణ్ తదితరులు ఉన్నాయి. శ్రీ మహావిష్ణు అలంకారం గరుడ వాహన సేవ విశిష్టతను ప్రధాన అర్చకులు వివరించారు. సాయంత్రం దివ్య విమాన రథోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధార్మిక సాహిత్య సంగీత మహాసభలు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

# పలు వివాహా శుభ కార్యమునకు హాజరైన ప్రభుత్వ విఫ్ సునీత

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని శుభం గార్డెన్‌లో బంధు శోభారాణి కుమారుని వివాహ మహోత్సవమునకు హాజరై వధువులను ఆశీర్వదించారు. తదుపరి ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్‌లో జరుగుతున్న కటకం ఆంజనేయులుని వివాహాము గుండ్ల శ్రీనివాస్ కుమార్తె వివాహాలకు వెళ్ళి ఆశీర్వదించారు. ఆలేరు మండలంం కొలనుపాక గ్రామంలో ఏఎన్నార్ గార్డెన్‌లో సర్పంచ్ బక్క రామ్‌నరసయ్య కుమార్తె వివాహమునకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు

# ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు చేతి కర్రల పంపిణీ

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపటే మండలం రఘునాథపురం గ్రామంలో బుధవారం ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలాదేవిల జ్ఞాపకార్థంగా ప్రారంభించిన ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీల, ఆరుట్ల శ్రీకాంత్‌రెడ్డిలు దాదాపు 300 మంది వృద్ధులకు చేతి కర్రల పంపిణీ ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరుట్ల రాంచంద్రారెడ్డి కమాలదేవిల జ్ఞాపకార్థం వృద్ధులకు చేతి కర్రల పంపిణీ చేస్తున్నట్లు, ఇలాంటి సేవా కార్యక్రమాలు తమకు ఎంతో సంతృప్తిని ఇస్తున్నాయని, ఇక మీదట కూడా మరిన్ని సేవలను చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఇలాంటి మంచి సేవలను గ్రామానికి అందిస్తున్నందుగాను వారికి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామపెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం గ్రామ సర్పంచ్ గాడి పెళ్లి శ్రావణ్‌కుమార్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్‌కుమార్, సిపిఐ జిల్లా నాయకులు కొల్లూరు రాజయ్య, మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, రాజాపేట మండల యువజన



అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, ఫౌండేషన్ సభ్యులు శ్రీధర్, చేనేత సంఘం నాయకులు కటక వెంకటేష్, గంజి పాండు, వార్డు మెంబర్లు బింగి పాండు, బల్ల మురళి, పులి మనమ్మ, గుజ్జ రామచంద్రం, నాగపురి కర్ణాకర్, మార్కశివ గౌడ్, మిట్ట కార్తిక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

శ్రీ లక్ష్మీనరసింహాస్వామివారిని బుధవారం కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదం అందించారు. శివా ల యం సూపరిండెంట్ శ ఒక ర్నా యక్ ఇతర ఉద్యోగులు వెంట ఉన్నారు.



# రఘునాథపురం మండలం కోసం ఆరుట్ల వారసుల సంఘీభావం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంత గ్రామాల ప్రజల



పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ 204వ రోజు బుధవారం చుట్టు ఉన్న గ్రామ ప్రజాల సమక్షంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షకు సంఘీభావంగా ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలాదేవి వారసులు, ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీల దేవి, శ్రీకాంత్‌రెడ్డిలు పాల్గొని మద్దతు ప్రకటించారు. మండల ఏర్పాటు లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.

# తుంగ బాలుకు ఓయూ డాక్టరేట్

*రాజాపేట ప్రభాతవార్త:*

ఉస్మానియా యూనివర్సిటీ జియాలజీ విభాగం నుంచి బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ జె.రత్నాకర్ పర్యవేక్షణలో పెట్రోలాజికల్ అండ్ జియోకెమికల్ స్టడీస్ ఆన్‌ది యాదగిరిగుట్ట గ్రానైట్స్, యాదాద్రి భువనగిరి డిస్ట్రిక్ట్, తెలంగాణ స్టేట్, సదరన్ ఇండియా అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి బాలు సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు





పీహెచ్‌డీ పట్టాలను ప్రధానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. తన పరిశోధనలో భాగంగా తుంగ బాలు రూపొందించిన పలు పరిశోధనా పత్రాలు వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లలో ప్రచురితమయ్యాయి. ఆయన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశారు. ఈ క్రమంలో ఎన్నో కేసులు ఆయన మీద నమోదవ్వడంతో పాటు జైలు జీవితాన్ని సైతం గడిపారు. గతంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి నల్గొండ జిల్లా టిఆర్ఎస్వీ ఇన్చార్జిగా, టీఎస్ జేఏసీ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఒకవైపు ఉద్యమం, విద్యార్థి రాజకీయాలను నడిపిస్తూనే మరోవైపు తన పరిశోధనను సైతం పూర్తి చేసి పీహెచ్‌డీని సాధించడం విశేషం. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, విద్యార్థి నాయకులు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన పరిశోధన పూర్తయ్యేందుకు ఆశీస్సులు అందజేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, తల్లిదండ్రులు, గురువులు, సహకరించిన స్నేహితులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ స్వామి వారిని దర్శించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని బుధవారం ఉప్పల ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంలో స్వామి దర్శనం అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఏఈఓ రామ్మోహన్ అభిషేక లడ్డూ ప్రసాదం అందించారు.

# గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే

*తుంగతుర్తి, మార్చి 1, ప్రభాతవార్త:*

గ్రామాల అభివృద్ధి కొరకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కిషోర్‌కుమార్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామపంచాయితీకి మంజూరు అయిన 10 లక్షల సీసీ రోడ్లను శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతితో గ్రామాల స్వరూపం పూర్తిగా మారిపోయిందని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా శాసనసభ్యులు కిషోర్‌కుమార్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, సర్పంచ్ నకిరేకంటి విజయ్, జిల్లా రైతుబంధు సమితి మెంబర్ నల్లు రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ నరేష్, వార్డు కోప్షన్ మెంబర్లు



నిరంజన్‌రెడ్డి, సింహాద్రి, యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు లింగయ్య, ఉప్పలయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వం నివారించడానికే కంటి వెలుగు

పెన్‌పహాడ్, మార్చి 1, (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందత్వాన్ని నివారించడానికి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంటి చూపుతో బాధపడుతున్న వారికి వారి కల్లలో వెలుగులు నింపడానికి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.





కంటి వెలుగును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, గ్రామశాఖ అధ్యక్షులు కీర్తి వెంకట్‌రావు, డాక్టర్ శ్రీలేఖ, నాయకులు గుర్రం అమృతరెడ్డి, బీజీగా గోపి, గోపిరెడ్డి, అధికారులు ఏపీఓ రవి, పంచాయితీ కార్యదర్శి సంజయ్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవం వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

### మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

సూర్యాపేట, మార్చి 1, (ప్రభాతవార్త):
పట్టణంలోని బుధవారం 12వ వార్డులో గల పిల్లలమర్రి చెన్నకేశవ స్వామి దేవాలయంలో 3వ తేదీ నుండి 8తేదీ వరకు జరుగు 119వ బ్రహ్మోత్సవ వేడుకల పోస్టర్లను మున్సిపల్ చైర్పర్సన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేవాలయాలకు ప్రాధాన్యత ఇచ్చి పునఃనిర్మాణం చేస్తూ భక్తులకు అందుబాటులో ఉండే విధంగా దేవాలయాలను గుర్తిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రావర్తి మహేష్,



చెరుకుపల్లి శ్రీనివాస్, చక్రదర్, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పల్లె హరి గౌడ్ సాయం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఇటీవల మరణించిన పిసికే కలమ్మ కుటుంబానికి పల్లె హరి గౌడ్ బుధవారం 50 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్‌కుమార్ గౌడ్, మార్క శివ గౌడ్, మిట్ట కార్తీక్ గౌడ్, మార్క నవీన్ గౌడ్, పద్మారావు, రచ్చ రాజు, సిద్దులు తదితరులు పాల్గొన్నారు. పల్లె హరి గౌడ్ కు ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీశ్రీ సీతారామాంజనేయస్వామి 16 రోజుల పండుగ



నూతనకల్, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త):
మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో ఇటీవల నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ, ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించి 16 రోజులు కావడంతో బుధవారం 16 రోజుల పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త ప్రజలు బిందెలతో నీటిని తీసుకువెళ్లి జలాభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు యువజన సంఘాల నాయకులు సర్పంచ్, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: కోమటిరెడ్డి చంద్రారెడ్డి

ఆలేరు, మార్చి 1, (ప్రభాతవార్త):
అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బూరుగు స్వప్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున మొదటిరోజు సమ్మెను పురస్కరించుకొని ఆలేరు రైల్వే స్టేషన్ నుండి ఐసీడీఎస్ ఆఫీస్ వరకు ర్యాలీ జరిపి అనంతరం ప్రాజెక్ట్ కార్యాలయంలో సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ఐసీడీఎస్‌కు కేంద్రం బడ్జెట్ పెంచాలని, టీచర్లతో సమానంగా అంగన్వాడీ ఉద్యోగులకు వేతనం, పెన్షన్, ఇఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. బకాయిపడ్డ ఇంక్రిమెంట్, ఇంచార్జి అలవెన్స్‌లు చెల్లించాలన్నారు. ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జిలను పిల్లలకు 5.00 రూపాయలు, గర్భిని బాలింతలకు 10.00 రూపాయలకు పెంచాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులతో పాటు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా



కమిటీ సభ్యులు మొరిగాడి రమేష్, మండల కన్వీనర్ సంగిరాజు, నాయకులు శ్యామల, ఉమ, మంజుల, సునీత, భాగ్య, అనురాధ, పద్మ, భూలక్ష్మి, కళ్యాణి, వహీదా, సరిత, బాలలక్ష్మి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

నూతనకల్, మార్చి 1, (ప్రభాతవార్త):



నేటి సమాజంలో రోజురోజుకు విపరీతమవుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విజయ మేరీ పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపయోగించే మొబైల్ ఫోన్ పిన్ నెంబర్లను, ఓటీపీ నెంబర్లను ఎవరికి తెలియజేయకూడదని ఎవరైనా సైబర్ ఉచ్చులో చిక్కుకొని డబ్బులు పోగొట్టుకున్నట్లయితే 1930కి డయల్ చెసినట్లయితే పోగొట్టుకున్న డబ్బులను వీలుంటే తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జునగౌడ్, స్థానిక ఎస్ఐ వై. ప్రసాద్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సీ అమలు చేయాలని జెన్కో ఉద్యోగుల నిరసన ధర్నా

నాగార్జునసాగర్, మార్చి 1 (ప్రభాతవార్త):
గత ఏడాది ఏప్రిల్ నుండి జెన్కో విద్యుత్ ఉద్యోగులకు పిఆర్సీ అమలు చేయాలని డిమాండ్‌తో బుధవారం నాగార్జునసాగర్‌లోని జెన్కో కార్యాలయం ఎదుట జెన్కో ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జెన్కో విద్యుత్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ పిఆర్సీ అమలులో జరుగుతున్న ఆలస్యాన్ని నిరసిస్తూ గత నాలుగు రోజులుగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. అయినా యాజమాన్యం నుండి ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన కనిపించకపోవడంతో నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఆర్టిజన్లకు వర్సనల్ పే బేసిక్‌లో కలపాలని, అన్‌లిమిటెడ్ మెడికల్ పాలసీని అమలు చేయాలని, సింగిల్ మాస్టర్ స్కేల్, స్పెషల్ గ్రేడ్ ఫోర్‌మెన్ పోస్టుల మంజూరు, తక్షణ పీఆర్సీ అమలు మొదలగు డిమాండ్లతో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇకనైనా యాజమాన్యం, ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ జెన్కో జేఏసీ చైర్మన్ ఎం యాసయ్య, కన్వీనర్ సంజీవరెడ్డి, కో చైర్మన్ కెవి.సత్యనారాయణ, కోకన్వీనర్ సైదు



శ్రావణ్‌కుమార్, అంజయ్య, నాగరాజు, రాము, సులక్ష్మి, కోటేశ్వర్‌రావు, టీవీ రామకృష్ణ, సుధాకర్, శ్రీకర్, ఉమా, రామకృష్ణ, నాగార్జున, హరిప్రసాద్, వలి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

మేళ్ళచెరువు మార్చి 1 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 2వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు మండలస్థాయి సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తామని బుధవారం ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ తెలిపారు. అన్నిశాఖల అధికారులు, ఉద్యోగులు, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొని అభివృద్ధి కార్యక్రమాల గురించిచర్చించాలని కోరారు.

## మార్కెట్ వైస్ చైర్మన్‌గా ముడెం రామలింగారెడ్డి

### - ఎమ్మెల్యే శానంపూడికి కృతజ్ఞతలు

మేళ్ళచెరువు మార్చి 1 ప్రభాతవార్త



స్థానిక సర్పంచ్ నివాసగృహంలో బుధవారం జరిగిన సమావేశంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి మాట్లాడుతూ మండలకేంద్రమైన మేళ్ళచెరువుకు హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీలో వైస్ చైర్మన్‌గా ముడెం రామలింగారెడ్డికి, డైరెక్టర్లుగా జనిగ వెంకటేశ్వర్లు, బుస్సా వెంకటయ్యలకు స్థానం కల్పించిన హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్‌ను, డైరెక్టర్‌ను అభినందించారు. హుజూర్‌నగర్ మార్కెట్‌లో ముగ్గురికి అవకాశం కల్పించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ బుస్సా లక్ష్మీ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఇమామ్, సహకార సంఘ చైర్మన్ కాకునూరి శంభిరెడ్డి, దేవాలయ చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, బోగాల బాలవెంకటరెడ్డి, బచ్చు శ్రీనివాసరెడ్డితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్యుల పాల్గొన్నారు.

## సిపిఐ మత విద్వేష రాజకీయాలకు వ్యతిరేకం

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్న చంద్రశేఖర్

హుజూర్‌నగర్ మార్చి 1 ప్రభాతవార్త



సిపిఐ మత విద్వేష రాజకీయాలకు వ్యతిరేకమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. బుధవారం సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలోఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మతతత్వ రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపిని హటావో దేశ్‌కి బచావో అనే నినాదానికి సిపిఐ కట్టుబడి ఉంటుందన్నారు. కమ్యూనిస్టులు మతాన్ని నమ్మకపోయినా నమ్మేవారి విశ్వాసాన్ని హక్కుగా గుర్తిస్తారని తెలిపారు. చిల్లర రాజకీయం కోసం వైద్య విద్యార్థి ప్రీతి మృతిని లవ్ జిహాద్‌గా బిజెపి నాయకులు ప్రకటించడాన్ని తప్పుపట్టారు. ఆడపిల్ల పరువుతో లత్కోర్ రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. డాక్టర్ ప్రీతి మృతిపై నిజ నిర్ధారణ కమిటీని నియమించి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 1 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో సర్పంచ్ శాసనాల నాగసైదులు అధ్యక్షతన ఎంపిపి గూడెపు శ్రీనివాస్ , జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎస్.కె.మౌలానా, గ్రామ కార్యదర్శి ఇందిర, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వైద్యసిబ్బంది, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి,మార్చి1,ప్రభాతవార్త:



గ్రామ ప్రజలు కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని,కంటిపరీక్షలు చేయించుకోవాలని తిదేడు సర్పంచ్ కాయితిని జితేందర్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని తిదేడు గ్రామంలో గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడినవారు కంటిచూపు మందగించినవారు సత్వరమే కంటి వెలుగు కేంద్రాలకు వచ్చి కంటిపరీక్షలు చేయించుకోవాలన్నారు. అవసరమైనవారికి కళ్లఅద్దాలను , మందులను ఉచితంగా అందజేస్తారని తెలిపారు. శని,ఆదివారాలలో క్యాంపుకు సెలవు ఉంటుందని అన్నారు. గ్రామంలో మొత్తం 8రోజులు క్యాంపు నిర్వహించడం జరుగుతుందని,గ్రామ ప్రజలంతా కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు,దాసరి శ్రీనివాస్‌యాదవ్,మెడికల్‌ఆఫీసర్ శివకుమార్, జనార్ధన్, ఆప్తోమెట్రిస్ట్ ఆరోగ్యయ్య, డిఇవో బాలు, ఎఎన్ఎంలు రామలక్ష్మి, సునీత, వారునడ సభ్యులు చింతకుంట్ల మమత రాకేష్, సోనాగంటి కృష్ణమాచారి, షైక్ బాలేమియా, కలగోని రాజశేఖర్, కొరివి యాదగిరి, సందే లక్ష్మయ్య, ఆశవర్కర్లు అంజమ్మ,భాగ్యమ్మ, విజయ, పుష్పలత, ధనమ్మ, కమలమ్మ, గ్రామ ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం: రఘువీర్‌రెడ్డి



త్రిపురారం,మార్చి 1 ప్రభాతవార్త

యువజన కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి నరేష్ కుటుంబాన్ని బుధవారం టిపిసిసి ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డిలు పరామర్శించారు. నరేష్ మాతృమూర్తి కోటమ్మ అకాల మృతితో ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అంతకు ముందు నిడమనూర్ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు పొదిల వెంకన్నయాదవ్, ఎన్ఎస్‌యుఐ ఇరుగు మధు, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సలీం, కడారి వెంకట్‌యాదవ్, నామా అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

త్రిపురారం, మార్చి 1 ప్రభాతవార్త

మండలంలోని మాటూర్ సబ్‌స్టేషన్ 33/11 కెవి పరిధిలో ఫీడర్ మరమ్మ తు పనులు జరుగుతున్నందున గురువారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ రవీందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మాటూర్, నీలాయిగూడెం సబ్‌స్టేషన్ల పరిధిలోని రాజేంద్రనగర్, బొర్రాయిపాలెం, అప్పలమ్మగూడెం, లోక్యాతండా, సీత్యాతండా, దొంకతండా, రాగడప తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున వినియోగదారులు సహకరించాలన్నారు.

## పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలి

### ...పదవతరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్అందజేత



కొండమల్లేపల్లి,మార్చి1,ప్రభాతవార్త:

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించాలని కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కెజిబివి , జెడ్‌పిహెచ్ఎస్ గురుకుల పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో మోడల్ పేపర్స్ అందించి వారికి తగు సూచనలు అందించారు.రానున్న వార్షిక పరీక్షల్లో భయాన్ని వీడి కష్టపడి చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాలని, మంచిమార్కులు సాధించాలని అన్నారు.భయంతో కాకుండా ఇష్టంతో చదవాలని అప్పుడే విజయం సాధించగలరని అన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సిఎంఆర్ఎఫ్

### .ఎంపిపి బాలాజి నాయక్

అడవిదేవులపల్లి,మార్చి1,ప్రభాతవార్త:



నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని అడవిదేవులపల్లి మండల ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో మండలంలోని నలుగురు లబ్ధిదారులకు మంజూరు అయిన 1లక్ష,66వేల రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమంకోసం పూర్తి భరోసా కల్పిస్తుందని,ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధికింద చికిత్సకు తగిన ఆర్థిక సహాయం బాధితులకు అందస్తుందని తెలిపారు.సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి కూరాకుల మల్లీశ్వరి గోపినాథ్,ఎంపిడివో మసూద్ షరీఫ్,చాంప్ల తండా సర్పంచ్,మాజీ మారెరకటట్ కమిటీ డైరెక్టర్ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం,మార్చి 1 ప్రభాతవార్త



అంధత్వరహిత తెలంగాణే సాధనగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు 2వ విడత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. మండలంలోని అంజనపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన కంటివెలుగు శిబిరాన్ని స్థానిక సర్పంచ్ అవిరెండ్ల వీరయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతానికి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో వైద్య ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పని చేసి అర్హులైన వారందరు కంటి పరీక్షలు చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గజ్జెల నారాయణమ్మ, నాయకులు ధర్మారెడ్డి , శ్రీనివాస్‌రెడ్డి , డాక్టర్ ముబాసి రోద్దీన్, సిహెచ్ఓ తావునాయక్, సిబ్బంది నాగయ్య, ఎఎన్ఎం రాములమ్మ, జీవిత, అంగన్‌వాడీ టీచర్ దుర్గమ్మ , ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయ రికార్డులు..మిల్లులో ప్రత్యక్షం..అక్కడే సంతకాలు

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు

త్రిపురారం,మార్చి 1 ప్రభాతవార్త

గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో ఉండాల్సిన గ్రామపంచాయతీ రికార్డులు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి రైస్‌మిల్లులో ప్రత్యక్షమయ్యాయి. వారికి అనుకూలంగా తీర్మానాలు చేసి..వార్డు సభ్యులకు తాయిలాలిచ్చి రైస్‌మిల్లులోనే వారితో సంతకాలు పెట్టించిన వైనంపై గ్రామస్తులు వైస్‌ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య అధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అలివేలుమంగమ్మకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపాసాగర్ శివారులో నిర్మిస్తున్న రంగా ఫుడ్‌ప్రొడక్స్ రైస్‌మిల్లుకు గ్రామపంచాయతీ అనుమతులు లేకపోవడంతో గత కొంతకాలంగా నిర్వాహకులు, గ్రామపంచాయతీ పాలకవర్గానికి మధ్య వివాదం చోటు చేసుకుందన్నారు. ఆ వివాదం సద్దుమనుగకపోవడంతో మిల్లు యాజమాన్యం నిర్మాణానికి అవసరమైన తీర్మానాల కొరకు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా ఆమె పంచాయతీ రికార్డులను గ్రామంలోని ప్రైవేట్ వ్యక్తికి చేతికిచ్చి మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్ వద్ద గల సాంబశివరైస్‌మిల్లుకు సదరు వార్డు సభ్యులను పిలిపించుకొని వారికి లంచం ఆశచూపి ఎలాంటి సమావేశాలు జరగకున్నప్పటికీ మిల్లు నిర్మాణానికి అనుమతులు ఇస్తున్నట్లు వారితో పంచాయతీ తీర్మాణం రికార్డులో సంతకాలు తీసుకున్నారని ఆరోపించారు. సర్పంచ్, పంచాయతీకార్యదర్శి, వార్డు సభ్యులు కుమ్మకై పంచాయతీ



రికార్డులు ప్రైవేట్ వ్యక్తికి చేతికిచ్చిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు సంబంధించిన పూర్తి ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బొల్లం సైదులుయాదవ్, ఎం.సైదులు, అవిరెండ్ల రవి, ఎన్.రంగారెడ్డి, సింగం సైదయ్య, పుల్లయ్య, లింగయ్య, కె.శ్రీనివాస్, జి.వెంకటయ్య బక్కయ్య, కందిమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మై హోం హోంకు ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డ్

మేళ్ళచెరువు మార్చి 1 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్‌కు బుధవారం నాగపూర్‌లో జరిగిన ఇండియన్ బ్యూరోఆఫ్ మైన్స్ 75వ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమాలలో కేంద్ర గనులశాఖ మంత్రి ప్రహ్లాదజోషి చేతుల మీదుగా మై హోంకు ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డును ప్లాంట్ హెడ్ శ్రీనివా సరావు, మైన్స్ జీఎం శ్రీనివా సరావులకు అందజేశారు. ఈ సందర్భంగా మై హోం యజమానులు కేంద్రగనులశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమలోని అన్ని విభాగాల అధికారులను, ఉద్యోగులను, కార్మికులను అభినందించారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి: ఎమ్మెల్యే

మిర్యాలగూడ అర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

యువకులు స్వయం ఉపాధి కొరకు ఏర్పాటు చేసుకున్న వ్యాపార కేంద్రాల్లో వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. పట్టణంలోని ఇస్లాంపురంలో విష్ణు ఎంటర్‌ప్రైజెస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిస్లరీ వాటర్ నూతన గోడౌన్‌ని రాష్ట్ర అగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి , మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా సంఘంలో గౌరవ ప్రదమైన జీవనం కొరకు స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని పలువురికి ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, కౌన్సిలర్లు అబ్దుల్ ఘని, ఉదయ్‌భాస్కర్, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, ఏడుకొండల్, మదార్‌బాబా, నిర్వాహకులు మహ్మద్ షఫీ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి కరాటే పోటీలకు అకాంక్ష విద్యార్థులు

హాలియా, ప్రభాతవార్త,మార్చి 1:



ఈనెల 5వ తేదీన భువనగిరి యాదాద్రి జిల్లా ఆత్మకూరులో విక్టరీ సుమన్ శోటోఖాన్ కరాటే అకడామీ అధ్వర్యంలో జరగనున్న జాతీయ స్థాయి కరాటే పోటీలకు హాలియా మున్సిపాలిటీలోని అకాంక్ష పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్ తెలిపారు. ఆత్మకూర్‌లో జరిగే పోటీలకు అండర్-14 విభాగంలో కటాస్‌లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ముకేష్, కార్తీక్, ప్రవీణ్, నాగచైతన్య, శశివాణి, ప్రణతీ, దీక్షిత, గౌతమ్, నజింబాబా, నవతేజ్, అదిత్య, తరుణ్, అనూహ్య, చరితనందన్, వరమ, లోకేష్, గీతాంజలి, పూజితలను పాఠశాల ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, ఉపాధ్యాయులు అభినందించారు

# సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమిద్దాం..విఓఏలు

మిర్యాలగూడ రూరల్, మార్చి 1 ప్రభాతవార్త



తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమిద్దామని మిర్యాలగూడ మండలం గ్రామసంఘం సహాయకుల మండల అధ్యక్షురాలు కపుల లక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల కొరకు గత కొంతకాలంగా వివిధ పద్ధతుల్లో ఉన్నతాధికారులకు నివేదించినప్పటికీ ఎలాంటి చలనం లేదన్నారు. సమస్యల పరిష్కారం తెలంగాణ ఐకెపివిఓఎల ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణకమిటి (బిఆర్‌ఎస్‌కెవి) సిఐటియు పిలుపు మేరకు కనీస వేతనం 26వేలు, సెర్ప్‌ఉద్యోగులుగా గుర్తింపు, అర్హత కలిగిన విఓఎలను సిసిలుగా పదోన్నతి కల్పించడంతో పాటు ఆరోగ్య, ప్రమాదబీమా సౌకర్యాలను కల్పించాలని తదితర డిమాండ్లతో ఈనెల 16, 17, 18 తేదీల్లో సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎంపిడి. వీరారెడ్డికి సమ్మె నోటీస్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి కంటు చంద్రకళ, మండల ఉపాధ్యక్షులు మట్టపల్లి చంద్రశేఖర్‌గౌడ్, సుహాసిని, కోశాధికారి జాన్, సభ్యులు లక్ష్మిపార్వతి, మంగ, లక్ష్మణ్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో నిఘా నేత్రాల పాత్ర కీలకం



మిర్యాలగూడ క్రైం, మార్చి 1 ప్రభాతవార్త

నేర నియంత్రణలో నిఘా నేత్రాల పాత్ర కీలకమని నల్లగొండ జిల్లా పోలీస్ అధికారి అపూర్వరావు అన్నారు. బుధవారం తన కార్యాలయంలో సామాజిక భద్రతపై వివిధ కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో పోలీస్‌శాఖ అధ్వర్యంలో చేపట్టే నేర నియంత్రణ చర్యలకు అందరూ సహకరించి మెరుగైన సమాజ నిర్మాణం కొరకు నిఘా నేత్రాల ఏర్పాటుకు సహకరించాలన్నారు. వ్యాపార సముదాయాలు, రహదారుల కూడళ్లతో పాటు గ్రామాలు, పట్టణాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాటులో భాగంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక, సామాజికవేత్త బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు విజయ రాజేంద్రప్రసాద్ రూ.లక్షల చెక్కును ఆమెకు అందజేశారు.అనంతరం ఆయనను ఎస్‌పి అపూర్వరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, సిఐ రాఘవేంద్ర, వెల్ఫేర్ అసోసియేషన్ అర్బన్ సంతోష్, మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), రంగా లింగయ్యతో పాటు పలువురు మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటింటికి తెలుగుదేశం, సభ్యత్వ నమోదు కార్యక్రమం

హాలియా, ప్రభాతవార్త,మార్చి 1:



నేటి నుంచి ఇంటింటికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ తెలిపారు. బుధవారం హాలియాలో టీడీపీ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయక్, టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ల ఆదేశాల మేరకు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపగడపకు ప్రచారం చేయడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు ఉడుతూరి నర్సింహారెడ్డి, పాతనబోయిన సైదయ్య, కొట్టె శ్రీనివాస్‌యాదవ్, మందా తిరుపతయ్య, సబ్బు బలరాంరెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు వేముల రామస్వామి, సైదులు, వెంకన్న, శంకర్‌గౌడ్, హరినాయక్, లక్ష్మారెడ్డి, ముత్తారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

కట్టంగూర్, మార్చి 1 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తోందని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నల్లగొండ పట్టణానికి చెందిన నీలగిరి విద్యాసంస్థల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో 10 పాయింట్లకు గాను పది జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.పదివేలను అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా నీలగిరి విద్యాసంస్థలవారు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేయడం చాలా గొప్ప విషయమన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత చదువులు అనగా డాక్టర్లు, ఇంజనీర్లు భవిష్యత్తులో కావాలని అది విద్య ద్వారానే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నీలగిరి విద్యాసంస్థల చైర్మన్ మారం నాగేందర్‌రెడ్డి, కట్టంగూర్ సర్పంచి చెనగోని సతీష్, హైస్కూల్ హెచ్ఎం జ్యోతి, నాయకులు గడుసు సుధీర్‌రెడ్డి, చుక్క సైదులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ అభివృద్ధిని అడ్డుకుంటున్న ఎమ్మెల్యే

కట్టంగూర్, మార్చి 1 ప్రభాతవార్త

సొంత పార్టీ సర్పంచినయినా తనపై కుట్రలు చేస్తూ స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటూ, అవినీతిపరుల కొమ్ము కాస్తున్నాడని స్థానిక సర్పంచి చెనగోని సతీష్ ఆరోపించారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య టిఆర్ఎస్ పార్టీలో చేరినప్పటి నుంచి తనను అనేక ఇబ్బందుల గురి చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై కక్షకట్టి ఎలాంటి తప్పులు చేయకున్న చెక్‌పవర్‌ను రెండుసార్లు రద్దు చేయించారని చెప్పారు. తనవెంట ఉంటేనే సహకరిస్తానని చెప్పగా కొన్ని నెలలపాటు ఆయనవెంట తిరిగానని ఐనా గ్రామ అభివృద్ధికి ఎలాంటి సహకారం అందించలేదని తెలిపారు. సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు 40 లక్షలు మంజూరుచేయగా అట్టి నిధులను పాలకవర్గం తీర్మానం లేకుండా ఇష్టారీతిగా, నాణ్యత లేకుండా పనులు చేపట్టారని చెప్పారు. ఉప సర్పంచ్ పై 11 మంది వార్డు సభ్యులు అవిశ్వాస ప్రకటించగా తీర్మానం నెగ్గినా నెలలపాటు దానిని అమలుకాకుండా ఎమ్మెల్యే అడ్డుకున్నారని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి పాలకవర్గం తీర్మానం లేకుండా లక్షలాది రూపాయలను విత్ డ్రా చేసి నిధుల దుర్వినియోగానికి



పాల్పడ్డాడని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరిన అధికారులు స్పందించడం లేదన్నారు. అధికారులు విచారణ జరిపి వార్డు సభ్యునికి చెక్ పవర్‌ను వెంటనే కల్పించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈసమావేశంలో వార్డుసభ్యులు పొడిచేటి శ్రీకాంత్, కావుగంటి గోపి, నిమ్మల యాదయ్య, గోశిక భాగ్యలక్ష్మిఅంజన్‌కుమార్, ఊటుకూరి లక్ష్మీశ్రీనుతదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యేపై ఆరోపణ

కట్టంగూర్, మార్చి 1 ప్రభాతవార్త

కట్టంగూర్ సర్పంచి చెనగోని సతీష్ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై చేసిన ఆరోపణలు అవాస్తమని కట్టంగూర్ ఉపసర్పంచి అంతటి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కట్టంగూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్వయంగా కట్టంగూర్ అభివృద్ధికి సిఎం కెసిఆర్ ద్వారా మూడు నెలల క్రితం రూ.66 లక్షల నిధులతోపాటు లక్ష్మీనారాయణ స్వామి గుడికి రూ.10 లక్షలు. అయ్యప్ప గుడికి రూ.25 లక్షలు, శివాలయానికి రూ.10 లక్షల నిధులు తెచ్చి, గ్రామ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నారన్నారని, ఎమ్మెల్యేను విమర్శించే అర్హత సర్పంచికి లేదన్నారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకొని గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ సమావేశంలో వార్డు



సభ్యులు రెడ్డిపల్లి మనోహర్, పొడిచేటి సైదులుగౌడ్, మునుగోటి ఉత్తరయ్య, నాయకులు ఐతగోని సైదులు, అంతటి నగేష్, ఏనుగు సైదులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సమగ్రాభివృద్ధి : జడ్పీటిసి

కట్టంగూర్, మార్చి 1 ప్రభాతవార్త



నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో మండలం సమగ్రాభివృద్ధిని సాధిస్తుందని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. మండలంలోని దుగినవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తూర్పుబాయిగూడెంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో మంజూరైన సిసి రోడ్డు పనులను ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ మండల అభివృద్దే ధ్యేయంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగినవెల్లి సర్పంచి వనం సైదమ్మదుర్గయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, పామన్‌గుండ్ల సర్పంచి వడ్డె సైదిరెడ్డి, నాయకులు శ్రీనివాస్, వెంకన్న, కొండల్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో యాంటీ ర్యాగింగ్‌యాక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలి



నేరేడుచర్లటౌన్ మార్చి 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో యాంటీ ర్యాగింగ్‌యాక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజనాయుడు డిమాండ్ చేశారు. ఆయన బుధవారం నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాకతీయ వైద్యశాలలో విద్యనభ్యసిస్తున్న ధరావత్ ప్రీతి మృతికి కారకుడైన సైఫ్‌ను, అతనికి సహకరించి వారిని కఠినంగా శిక్షించి భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన యువతులు అత్యాచారానికి గురైతే ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంబించడం విచారకరమనా న్నరు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజాసంఘాల బాధ్యులు ఎ.లక్ష్మి, రావుల సత్యం, చిలకరాజు శ్రీను, ఎల్లబోయిన సింహాద్రి, రేఖ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధించి మాదిగ అమరులకు అంకితంచేస్తాం

హాలియా, ప్రభాతవార్త,మార్చి 1:



ఎస్సీ వర్గీకరణను సాధించి మాదిగ అమరులకు అంకితం చేస్తామని ఎమ్మెస్పీ జిల్లా నాయకులు గడుసు సైదేష్‌మాదిగ అన్నారు. బుధవారం హాలియాలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో అశువులు బాసిన మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన నిర్లక్ష్యం వల్ల వర్గీకరణ పోరులో ఎంతో మంది ఉద్యమవీరులను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి 8 ఏళ్ల అవుతున్నా ఇంత వరకు అమలు చేయలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణను అమోదింప చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ నాయకులు గార్లపాటి ప్రసాద్‌మాదిగ, ఎరుపుల వెంకటయ్య, సైదులు, యడవల్లి రాంబాబు, సురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పత్తిని ఎక్కువగా ప్రొత్సహించేలా గ్రామాల్లో కార్యమ్రాలు నిర్వహించాలి

హాలియా, ప్రభాతవార్త,మార్చి 1:



యాసంగిలో పత్తిని ఎక్కువగా ప్రొత్స హించేలా గ్రామాల్లో కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి సుచరిత వ్యవసాయాధికారులకు సూచనలు చేశారు. బుధవారం అనుముల మండలంలోని అంబటిపల్లి రెవిన్యూ గ్రామంలో పంటల పొలాలను పరిశీలించి 20 మంది రైతులకు సంబంధించి పంటల వివరాలను నమోదు చేశారు. అదే విధంగా గ్రామంలో యాసంగిలో మల్చింగ్ విధానంలో వేసిన పత్తి పంటను పరిశీలించి, చీడపీడలు నివారణకు రైతులకు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయాధికారి కీర్తి, అనుముల మండల వ్యవసాయాధికారి సంతోషి, వ్యవసాయ విస్తరణ అధికారి అభిలాష్‌యాదవ్, రైతులు శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో నిర్మాణపనులను చేపట్టాలి : ఎంపిపి

కట్టంగూర్, మార్చి 1 ప్రభాతవార్త



మన ఊరు మనబడి ద్వారా ఆయా పాఠశాలల్లో చేపట్టే పనులను నాణ్యతాప్రమాణాలతో చేపట్టాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని బొల్లేపల్లిలోని పాఠశాలలో నిర్మిస్తున్న తరగతి నిర్మాణపనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చేందుకే మన ఊరు మనబడి ద్వారా పెద్దఎత్తున నిధులను విడుదల చేస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులను అడిగి మధ్యాహ్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ చింతమల్ల చలపతి, ఉపసర్పంచి ఎర్ర వెంకన్నగౌడ్, పంచాయతీ కార్యదర్శి వీపూరి రవీందర్, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాసవి వనితాక్లబ్‌ల సేవలు శ్లాఘనీయం

## - వాసవిక్లబ్ రీజనల్ ఛైర్మన్ రాయపూడి భవాని

నేరేడుచర్లటౌన్ మార్చి 1 (ప్రభాతవార్త

సమాజంలో అన్ని వర్గాలలోని అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల వారికి వాసవి వనితాక్లబ్‌లు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు శ్లాఘనీయమని వాసవిక్లబ్ రీజనల్ ఛైర్మన్ రాయపూడి భవాని అన్నారు. బుధవారం నేరేడుచర్లలో వాసవి వనితాక్లబ్‌ల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వాసవిక్లబ్ సేవే లక్ష్యంగా అంతర్జాతీయ స్థాయిలో చేస్తున్న సేవలు ఎంతో అమోఘమని కొనియాడారు. నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్‌ల నూతన కార్యవర్గం ఏర్పడిన కొద్దికాలంలో ఇతర క్లబ్‌ల కంటే సేవా కార్యక్రమాలలో ముందుందని కొనియాడారు. మొదటవాసవి క్లబ్ సేవా కార్యక్రమాల రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అంగవైకల్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద మహిళకు






వాకింగ్‌స్టాండ్ పంపిణీ చేశారు. అనంతరం రీజనల్ ఛైర్మన్ రాయపూడి భవాని జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితాక్లబ్‌ల అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శులు గజ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య, కోశాధికారులు పొలిశెట్టి అశోక్, ఈగా భాగ్యలక్ష్మి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాచకొండ శ్రీనివాసరావు, మాజీ జోన్ ఛైర్మన్ కందిబండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు ఊట్కూరి నటరాజ్, మాశెట్టి మోహన్, వీరవెల్లి కోటేశ్వరరావు, పాల్వాయి గోపాలకృష్ణ, గరిణె వాసు, వెంపటి వెంకన్న, పోతుగంటి సత్యం, వీరవెల్లి చినఅప్పయ్య, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, జూలూరి అశోక్, చందా కిషన్, కొత్త పద్మావతి, లకుమారపు సువర్ణ, శింగిరి కొండ ఇందిర, గరిణ జ్యోతి, కందిబండ కళావతి, నర్మద, కరుణ, శోభారాణి, లక్ష్మి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్ రిమాండ్

## - రూ.2 లక్షల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

నేరేడుచర్లటౌన్ మార్చి 1 (ప్రభాతవార్త

దుర్వసనాలకు బానిసై దొంగతనాలే వృత్తిగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగను నేరేడుచర్లలో బుధవారం అరెస్ట్ చేసినట్లు హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి నేరేడుచర్లపోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ వెల్లడించిన వివరాల ప్రకారం నేరేడుచర్లకు చెందినశ్రీరామదాస్ జగన్ ఈనెల 9న స్థానిక పోస్టాఫీస్ వీధిలోని ఒక గృహంలో ఒంటరిగా ఉన్న ఒక వృద్ధురాలికి కత్తిని చూపించి మెడలోని బంగారు పుస్తెలతాడును దొంగిలించడానికి ప్రయత్నించగా ఆ వృద్ధురాలు కేకలు వేయడంతో చుట్టుపక్కల ప్రాంత ప్రజలు రావడంతో కత్తిని చూపించి అక్కడ నుండి పారిపోయి వెంకట రామాటాకీస్ సమీపంలోని రేపాల జనార్ధన్ ఇంటికి తాళం వేసి ఉన్న విషయాన్ని గమనించి రాయితో తాళం పగలకొట్టి గృహంలోకి ప్రవేశించి బీరువాను పగులగొట్టి రెండు ఉంగరాలు, 5 జతల చెవుల కమ్మలు, రెండు జతల వెండిపట్టీలు, రూ.20వేల నగదు దొంగిలించుకొని విజయవాడకు వెళ్లి దొంగిలించిన నగదును జల్సాలకు ఖర్చుచేసి ఆభరణాలనేరేడుచర్లలో విక్రయించడానికి వచ్చి రామాపురం రోడ్డులో సంచరిస్తుండగా స్థానిక పోలీసులు గమనించి పట్టుకొని దొంగిలించుకుపోయిన సుమారు రూ.2 లక్షల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని జగన్‌ను అరెస్ట్‌చేసినట్లు తెలిపారు. జగన్ గత పది సంవత్సరాల నుండి నేరేడుచర్ల, మిర్యాలగూడ, ఎల్‌బినగర్, వనస్థలిపురం, చైతన్యపురి, ఖమ్మం,కొవ్వూరు తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనం కేసులు నమోదు కాగా జైలు జీవితంకూడా గడిపాడు. సుమారు 5నెలల క్రితం చివరిసారిగా వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడి అరెస్టు అయి చర్లపల్లి జైలునుండి రెండునెలల క్రితం విడుదలై లారీ క్లీనర్‌గా పని చేస్తూ ఈనెల 9న నేరేడుచర్లలోని అతని కుటుంబసభ్యులను కలవడానికి వచ్చి డబ్బులు లేకపోవడంతో ఈ దొంగతనాలకు పాల్పడినట్లు







తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన శ్రీరామ్‌దాస్ జగన్‌ను ఎస్ఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్‌సిబ్బంది చాకచక్యంగా రూ.2లక్షల ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం పట్ల అభినందించారు. అనంతరం జగన్‌ను రిమాండ్‌కు పంపారు.మండలపరిధిలోని బాలిక అత్యాచారం కేసులో నిందితుడిని అరెస్ట్ చేయడంలో కీలకపాత్ర పోషించిన కానిస్టేబుల్ రవీందర్‌తోపాటు దొంగతనం కేసును అతి తక్కువ కాలంలో దొంగను పట్టుకొని ఆభరణాలను స్వాధీనం చేసుకోవడంలో కృషిచేసిన నటరాజ్ నాగరాజు, శంభయ్యలకు రివార్డులను అందజేశారు.

## మిషన్ భగీరథ పైపు పగిలి వృధాగా పోతున్న నీరు..

నేరేడుచర్లటౌన్ మార్చి 1 (ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన మిషన్ భగీరథ పథకం కొంతమందిగుత్తేదారుల నాసిరకం పనులు చేపట్టడంతో పైపులు పగిలి నీరు వృధా అవుతూ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. బుధవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామగిరి సమీపంలో మిర్యాలగూడ- కోదాడ రహదారి వెంట ఉన్న మిషన్ భగీరథ పైపు లీకై నీరు మొత్తం వృధాగా పోతుండటంతో భారీ వరదను తలపించే విధంగా ఉంది. నీరు మొత్తం రహదారిపైకి రావడంతో వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యారు. పైపు లీకైన విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. దీంతో వరద ఆగింది.



అధికారులురానున్నవేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఏర్పాటు చేసి ఇంటింటికి నీరందే విధంగా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

నేరేడుచర్లటౌన్ మార్చి 1 (ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీలో 243, 244, 250, 253 సర్వేనెంబర్లలో గల ప్రభుత్వ భూములలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. బుధవారం ఈ ధర్నాకు బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బుడిగె మల్లేష్‌యాదవ్, జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్, నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లగానిసుబ్బుగౌడ్, మహిళ కన్వీనర్ బండి రమణ, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జిలకర రామస్వామి, నియోజకవర్గ కోశాధికారి సయ్యద్ హుస్సేన్, మండల కన్వీనర్ వాసా కరుణాకర్, నిరుపేదల సంఘం వాసా పల్లయ్య, లక్ష్మయ్య, గోపి, మాలాంటి, అలివేలు, లక్ష్మమ్మ, నందిని, లక్ష్మీలు మద్దతు తెలిపారు.

## గ్రామాలకు ఆర్టీసి బస్సులు నడిపించాలి

నేరేడుచర్లరూరల్ మార్చి 1 (ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసి బస్సులు నడిపించాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో పాలకీడు, నేరేడుచర్ల మండలాలకు చెందిన పెంచికల్‌దిన్నె, మేడారం, జాన్‌పాడ్, గుండెబోయినగూడెం తదితర గ్రామాలకు ఆర్టీసి బస్సులు నిర్వహించేవారు. రోడ్లు సక్రమంగా లేనిరోజుల్లో ఆర్టీసి బస్సులను నిర్వహించిన మిర్యాలగూడ, కోదాడ డిపోల వారు రోడ్లు సక్రమంగా నిర్మాణం చేసిన తర్వాత ఆర్టీసి బస్సులు నిర్వహించకపోవడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులను, ఉద్యోగులను, ప్రయాణీకులను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసిబస్సులు గ్రామాలకు నడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## సిపిఎం మహాసభకు తరలిన శ్రేణులు

చింతలపాలెం మార్చి 1 (ప్రభాతవార్త



మండలకేంద్రం నుండి మిర్యాలగూడలో జరిగే మహాసభకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు వాహనాల ద్వారా బుధవారం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఎం మండలకార్యదర్శి కందుల సుందరమౌళీశ్వరరెడ్డి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. తరలి వెళ్లిన వారిలో జంగాల పుల్లయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ చిన్నరామయ్య, మునగాపెద రామయ్య, మునపాకుల సీతారాములు, అంజయ్య, గురవయ్య,మహిళా నాయకురాలు వేముల భూలక్ష్మి, రామలక్ష్మి, కారింగుల నాగమణి, తన్నీరు చినధామస్, లింగంపల్లి రాములు, శ్రీను, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

## మండల అభివృద్ధికి కృషి చేస్తా..

చింతలపాలెం మార్చి 1 (ప్రభాతవార్త



ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని జోగు శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివోగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఎంపిడివో గ్యామానాయక్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లినందున సిఈవో సూర్యాపేట ఉత్తర్వుల ప్రకారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియామకం చేశారన్నారు. అనంతరం అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో గ్రామాలలో అభివృద్ధి పనులపై శ్రద్ధ వహించి పూర్తి చేసేలా చర్యలు చేపడతానని సూచించారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విశిష్ట పూజలు

భూదాన పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్‌పోచంపల్లి మండలంలోని కనుముక్కల గ్రామంలో గల పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం నిత్య హోమ పూర్ణాహుతి బలిహరణ కార్యక్రమాలతో పాటు అత్యంత వైభవంగా చక్రస్నాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి ఉత్సవా మూర్తి వేద పండితులు స్నానాల నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు ముగింపు అయ్యాయి. ఈ కార్యక్రమానికి పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జడ్పీటిసి కోట పుష్పలత మల్లారెడ్డి ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు గట్టు పాండురంగారెడ్డి, అధ్యక్షులు నూకల లింగస్వామి, సభ్యులు కోట చంద్రారెడ్డి, కోట సత్తిరెడ్డి, కోట అజిత్‌రెడ్డి, బోయినపల్లి పురుషోత్తం రెడ్డి, పడమి సతీష్‌రెడ్డి, మట్టపల్లి లింగస్వామి, ముట్టుకోలోజు వేణుగోపాల చారి, మరియు ఆలయ అర్చకులు చిలకమర్రి వంశీకృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంటిచూపు సమస్యలు కంటి వెలుగుతో పరిష్కరించుకోవాలి: ఎంపీపీ

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండలంలోని చిర్రగూడూరు గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం మండల ఎంపీపీ దర్శనాల అంజయ్య ప్రారంభించారు. చీకటి బతుకుల నుండి వెలుగు నింపేందుకు గ్రామాల్లో కంటి చూపుకు దూరమై అవస్థలు పడుతున్న ప్రజలను గుర్తించి కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టారని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీరాములు జ్యోతి అయోధ్య, గ్రామ సర్పంచ్ కంభంపాటి పరమేష్ గౌడ్, ఎంపీటీసీ పాశం యాదమ్మ, సత్యనారాయణ, వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

వేములపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:



కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శమని ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అగ్రో చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. బుధవారం మడల పరిధిలోని రావులపెంట గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు సరైన చికిత్స పొందక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పేద కుటుంబాలకు అండగా ఉండాలన్నారు. సొంత గ్రామానికి వెళ్లి ఇంటింటికి కంటి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్రామసర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కంటివెలుగు పథకాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారుగా 15రోజుల పాటుగా గ్రామంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18సంవత్సరాల పైబడిన వారంతా కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నంద్యాల శ్రీరామ్‌రెడ్డి, ఉపసర్పంచ్ సైదులు, ఏఎన్ఎం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలన్నదే సీఎం కెసిఆర్ లక్ష్యం

మాడ్గులపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:



ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలన్నదే సీఎం కెసిఆర్ లక్ష్యమని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మండలంలోని మాచనపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిబిరాన్ని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ బుధవారం రోజు ప్రారంభించారు. అనంతరం అబంగాపురం, కేశవాపురం గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు బోడ చిన్నలక్ష్మమ్మ, కుంచెం సంధ్యలకు ఒక్కొక్కరికి ఒక లక్షనూట పదహార్లు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా కేశవాపురంకి చెందిన నిర్మటి చిన నల్లింగారెడ్డికి రూ.20వేలు, అభంగా పురం గ్రామానికి చెందిన శివకి రూ.20వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా ప్రతి పేదవాడికి స్పష్టమైన కంటి చూపుని అందించాలని లక్ష్యంతో పేదల అవసరాల నుంచి పుట్టిన ప్రతి కష్టాన్ని సంక్షేమ పథకాల రూపంలో తీర్చిదిద్దిన ఏకైక నాయకుడు సీఎం కెసిఆర్ అని ప్రతి ఒక్కరి ఆశీర్వాదాలు మన నాయకునికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పద్మశ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పగిళ్ల సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జంజీరాల దిలీప్‌కుమార్, షేక్ ఖాసీం, నాయకులు యాదగిరిరెడ్డి, వెంకన్న, జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, నరేందర్, దర్శనం శ్రీను, నాగయ్య, స్వర్ణాల నాగరాజు, తవిటి సైదులు, కన్నెబోయిన నాగరాజు, బూర రమేష్, కొండేటి వెంకన్న, ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డి, ఆర్‌ఐ అక్తర్‌అలీ, డాక్టర్ రజిత, సూప రింటెండెంట్ సోమయ్య, ఏఎన్ఎంలు నాగలక్ష్మి, రోజా, అంగన్ వాడీ సిబ్బంది పద్మ, ధనమ్మ, సుజాత, ఆశా కార్య కర్తలు మల్లేశ్వరీ, సైదమ్మ, మంజుల, మహేశ్వరీ, మంగమ్మ, లక్ష్మి, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపికి పథనం తప్పదు : ఎంఆర్‌పియస్

చిలుకూరు, మార్చి 1 ప్రభాతవార్త ;



మాదిగలను మోసం చేస్తున్న బిజేపికి రాజకీయ పథనం తప్పదని పాదయాత్ర రథసారదులు బొజ్జ సైదులు, ఏపూరి రాజులు లన్నారు. మహాజననేత మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగల సంగ్రామ యాత్ర రెండవరోజు చిలుకూరులో బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 15న హైదరాబాద్ రాజధానిని దిగ్బంధం చేస్తున్నట్లు తెలిపారు. బిజేపి ప్రభుత్వం మాదిగ ఉప కులాలను మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వడ్డెపల్లి కోటేష్, మండల ఇన్‌చార్జ్ మల్లెపంగు సూరిబాబు, పిడమర్తి పెద్ద వెంకట్రావ్, సిద్దెల శ్రీను, మౌలానా, రామకృష్ణ. అంజిబాబు, సైదులు, మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

నార్కట్‌పల్లి, మార్చి 1 ప్రభాతవార్త

మండ లంలోని తొండల్ వాయి గ్రామానికి చెందిన యువ రైతు బండారు స్వామి (39) అప్పుల బాధ తాళలేక ఆత్మ హత్య చేసుకుని మృతి చెందినందున ఆ కుటుం బాన్ని అన్ని విధా లుగా ఆదుకోవాలని మాజీ ఎంపిటిసి అక్కెనపల్లి ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ కొమ్ము యాదయ్య బుదవారం పత్రికలకు ఇచ్చిన ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

## గొర్రెలకు నట్టల మందుల పంపిణీ

నార్కట్‌పల్లి, మార్చి 1 ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో గొర్రెలకు ఉచిత నట్టల మందుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య ప్రారంభించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి

: అనంతుల మోహన్‌రెడ్డి

వేములపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:



ప్రజా జీవితంలో ఉండే నాయకులు పరిణతి చెంది మాట్లాడాలని రౌడీలు వాడే బాషా వాడొద్దని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడబోయిన అర్జున్‌కు మోహన్‌రెడ్డి హితవు పలికారు. బుధవారం సల్కునూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డిపై అర్జున్ చేసిన అనుచిత ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికైనా బుద్ది మార్చుకోకుంటే ప్రజల నుండి తిరుగుబాటు ఎదురుకోక తప్పదని కాంగ్రెస్ నాయకులు మైండ్ గేమ్ రాజకీయాలు మానుకోకుంటే ప్రజా క్షేత్రంలో భంగపాటు తప్పదన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం కృష్ణ, సర్పంచ్ రాజు, మాజీ డైరెక్టర్ గడ్డం వెంకన్న, ఉపసర్పంచ్ గౌరవ సలహాదారులు బారి సైదులు, మాజీ సర్పంచ్ తుపాకుల సైదులు, మాజీ ఉపసర్పంచ్ గడ్డం శ్రీను, బచ్చలకూరి శోభన్‌బాబు, ముక్కముల వెంకన్న, కరుణాకర్, లొడంగి నవీన్, గంట సైదులు, అంకెపాక సైదులు, పాపయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ఆకస్మిక తనిఖీ

నార్కట్‌పల్లి, మార్చి 1 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం రెండవ విడతలో భాగంగా నార్కట్‌పల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మండల వైద్య అధికారి సారా సుల్తానా బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.కార్యక్రమం అమలు తరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఇప్పటివరకు మొత్తం 1213 రీడింగ్ గ్లాసెస్,185 ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ అందించినట్లు తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆమె కోరారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహించాలని సీఎం కెసిఆర్‌కు లేఖ



నడిగూడెం, మార్చి 1 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలంటూ బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తపాలా కేంద్రం ద్వారా లేఖ రాసినట్లు నడిగూడెంకు చెందిన ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త మొలుగూరి గోపయ్య తెలిపారు. పట్టణాల్లో రోజు రోజుకు షుగర్, బిపి, కిడ్నీ, క్యాన్సర్ లాంటి రోగుల సంఖ్య పెరుగుతుందని, ఈ రోగుల సంఖ్య పెరగడానికి కారణం మనం తీసుకునే ఆహారమమేనని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించే పంట సాగులో రోజు రోజుకు విపరీతంగా క్రిమిసంహారకాలను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. దీనిని అరికట్టాలంటే క్షేత్ర స్థాయిలో ప్రతి రైతు అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు సమాజానికి ఆరోగ్యవంతమైన ఆహారం అందించడానికి రైతులను ప్రకృతి వ్యవసాయంపై చైతన్యపరిచేందుకు ప్రత్యుక ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు నిర్వహించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పితామహుడు పాలేకర్ అడుగు జాడల్లో తెలంగాణ రాష్ట్రంలో పలు గ్రామాల్లో అనేక మంది రైతులు పలు గ్రామాల్లో అనేక మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. రైతులను ప్రోత్సహించేందుకు క్షేత్ర స్థాయిలో ప్రత్యేక ప్రతినిధులు లేరని, ప్రభుత్వం మండలం, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక సిబ్బందిని రైతులకు ఇన్‌పుట్ రూపంలో ప్రకృతి వ్యవసాయానికి ముడి పదార్థాలను అందజేసి ప్రోత్సహించాలన్నారు. ఇందుకు గాను ఏడాదికి దాదాపు రూ. 150 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. భవిష్యత్‌తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇప్పటి నుండే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరుతూ సీఎం కెసిఆర్‌కు లేఖ రాసినట్లు ఆయన తెలిపారు.

## మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

దేవరకొండ,మార్చి1,ప్రభాతవార్త:

గ్రామాలలో మౌలికవసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం ఊరు, మన ప్రభుత్వ పథకాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మంగబావి గ్రామంలో రూ.33 లక్షల వ్యయంతో చేపడుతన్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలోమౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాధరణకు గురైన గ్రామాలు బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగామారిందని తెలిపారు. ఒక్కో గ్రామానికి సంక్షేమ పథకాల అమలుకోసం కోట్ల వెచ్చిస్తున్నారని,ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ



సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నిర్మల పార్వతమ్మ, ఉప సర్పంచ్ కొండల్, బొడ్డుపల్లి కృష్ణ, వెంకటయ్య, రమావత్ శ్రీను, శ్రీశైలం, కిష్టనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పాలనలో విఫలమైన తెలంగాణ ప్రభుత్వం

నార్కట్‌పల్లి, మార్చి 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేక నిర్ణయాల వల్ల తెలంగాణ ప్రజలు ఇబ్బ ందులకు గురవుతున్నారని, పాలనా పరంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకులు కడగంచి రమేశ్ అన్నారు.బుధవారం మండలంలోని మాండ్ర, నిమ్మాని, నార్కట్పల్లి గ్రామాలలోని శక్తి కేంద్రాలలో ప్రజా గోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు.రాజ్యాంగ, మహిళా, రైతు,ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అమలు చేసి అందరినీ ఇబ్బందుల పాలు చేస్తున్నారని, ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేకపోయారని ఆయన అన్నారు.యువకులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పనలో విఫలమయ్యారని, పేద వారికి రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులకు పెన్షన్లు, డబల్ బెడ్ రూం ఇళ్ళు, 3 ఎకరాల స్థల ం అన్నీ అంది ద్రాక్షగా మారాయని అన్నారు.రైతులకు రైతు బంధు ఇవ్వకుండా, రుణమాఫీలు చేయకుండా వారిని మోసం చేస్తున్నారని అన్నారు.బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, దళిత బంధు పేర మరోమారు ప్రజలను మోసం చేయడానికి సిద్ధమయ్యారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నారని, ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన నాయకులలో ఒకరుగా ఉన్న నరేంద్రమోడీ ప్రజారంజక అభివృద్ధి కేంద్రిత పాలనకు పట్టం కడుతూ ఆయనను జి20 అధ్యక్ష పదవితో అలంకరింపజేశారని కొనియాడారు.ఎన్నో విపత్కర పరిస్థితుల్లో కూడా దేశాన్ని ముందంజలో నడుపుతున్న శక్తివంతమైన నాయకుడని, ఎన్నో ప్రాజెక్టులను ఆయన పూర్తి చేస్తున్నారని, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ వందే భారత్ రైళ్ళ ప్రాజెక్టు, కరోనా టీకాలు,మందులు, జాతీయ రహదారుల అభివృద్ధి, మరుగుదొడ్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆయన చేపడుతున్నారని అన్నారు.రైతులు, మహిళలు, పేదలు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తున్నారని అన్నారు.ఫ్రాన్స్ లాంటి దేశాలు, బిల్‌గేట్స్ లాంటి వ్యక్తులు మోడీ గారిని, భారతదేశాన్ని అభినందించకతప్పలేదని, ఎన్నికలకు ముందు ఇచ్చే కేసీఆర్ హామీలను నమ్మొద్దని , మోడీ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన కోరారు.ఉజ్వల గ్యాస్ కనెక్షన్లతో ప్రతి గ్రామంలో కూడా ఎల్‌పిజి అందుబాటులో ఉంచి వారి కష్టాలను తీర్చడంతో పాటు , రైతులకు ఆరు వేల రూపాయల పెట్టుబడి సహాయం, ఫసల్ భీమా,ఎమ్ఎస్పీల ద్వారా భరోసాగా నిలబడిన కేంద్ర ప్రభుత్వం అందరికీ ఆదర్శంగా ఉందని అన్నారు.లక్షల కోట్ల నిధులతో అనేక ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని కూడా తెరిపించిన ఘనత మోడీదేనని అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్, మైల నర్సింహ్మా, పజ్జూరి వెంకట్ రెడ్డి, శేపూరి రవీందర్, మల్లెబోయిన రమేశ్, తరాల శ్రీనివాస్, మునుకుంట్ల గణేష్, పాల్వాయి భాస్కర్ రావు, శేపూరి రాజు,లింగాల వీరయ్య, గంట్ల యాదగిరి రెడ్డి, నడింపల్లి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## రేవంత్‌రెడ్డిపై దాడి పట్ల ఖండన

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :

పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని మండల కాంగ్రెస్ పార్టీ బుధవారం తీవ్రంగా ఖండించింది. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు యాసా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ .. ప్రజాసమస్యలపై హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహిస్తున్న రేవంత్‌రెడ్డిపై టమాటాలు, కోడిగుడ్లతో దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాసమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం సిగ్గుచేటని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే బిఆర్ఎస్ తగిన గుణపాఠం చెపుతారని ఆయన అన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దులు, కాంగ్రెస్ నాయకులు తండా శ్రీశైలం, సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, కట్టెకోల హనుమంతు, బిగోజు నర్సింహాచారి, పోతగాని మల్లేశం, నోముల వెంకట్‌రెడ్డి, తవిటి రాజు, గుండెగాని కిరణ్, దిగోజు భరత్ ఉన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మోక్షమెప్పుడో?



మర్రిగూడ, మార్చి 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మోక్షమెప్పుడోనంటూ సిబ్బంది, సంబంధిత అధికారులు ఎదురుచూస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు 30 పడకలతో నూతన ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించారు. అందులో అరకొర సిబ్బందిని నియమించడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కూడా పనిచేయాల్సి ఉంది. వైద్య విధాన పరిషత్ ఆధీనంలో 30 పడకల ఆసుపత్రి నిర్వహణ కొనసాగుతుండగా డిఎంహెచ్‌వో ఆధీనంలో విధులు నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ ్బంది వైద్య విధాన పరిషత్ సిబ్బందితో కలిసి పని చేయడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. గత నెలలో సర్వసభ్య సమావేశంలో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శివన్నగూడ గ్రామ పరిధిలోకి తరలించి అక్కడే విధులు నిర్వహించాలని తీర్మానించారు. అదే సభలో శివన్నగూడ గ్రామంలో విధుల నిర్వహణకు అనుకూలంగా ఉండే విధంగా పక్కా గృహాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రామ సర్పంచ్ చిట్యాల సబిత యాదగిరిరెడ్డిని ఎంపిపి కోరారు. శివన్నగూడకు తరలించినట్లయితే తమ విధులు సక్రమంగా నిర్వహించబడుతాయని అదే విధంగా అక్కడి పరిసరాల్లోని ఏడు సబ్ సెంటర్లలోని ప్రజలకు కూడా ఆరోగ్య సేవలు అందించేందుకు వీలుగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. తక్షణం శివన్నగూడ పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తరలించాలని పలువురు కోరుతున్నారు.

